


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 13-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 264 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## ప్రజా శ్రేయస్సే ప్రణాళికగా..

- మేనిఫెస్టోనే ప్రధాన నియమావళి
- వైఎస్ఆర్ గృహ పథకానికి రూ.5వేల కోట్లు
- మధ్యాహ్న భోజన పథకానికి రూ.1077 కోట్లు
- డ్వాక్రామహిళలకు రూ.1140 కోట్లు
- అమ్మ ఒడి కోసం రూ.6,455.80 కోట్లు
- అన్నిపాఠశాలల్లో ఆంగ్ల బోధన
- వందశాతం రీయింబర్స్‌మెంట్
- ఏపీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి బుగ్గన



అమరావతి: ఏపీ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను సత్యానికి తప్ప దేనికీ లొంగి ఉండను. సత్యం కాక నేను సేవించ వలసిన ఏ దేవుడూ లేడు అంటూ గాంధీజీ చెప్పిన మాటలను ఉటంకించారు. రాజకీయాల్లో విశ్వసనీయత ముఖ్యమన్నారు. ప్రజలు కోరిన పాలన కోసం సీఎం కృషి చేస్తున్నారు. నమ్మకం, విశ్వసనీయతే ప్రాతిపదికగా ప్రజలు తీర్పు ఇచ్చారు. విలువలతో కూడిన రాజకీయాలను పునరుద్ధరించేందుకు సీఎం కృషి చేస్తున్నారు. పార్టీ మేనిఫెస్టో తమకు పవిత్ర గ్రంథమని సీఎం జగన్ చెప్పారు. మా ప్రభుత్వానికి మేనిఫెస్టోనే ప్రధాన నియమావళిగా ఉంటుంది అని బుగ్గన చెప్పారు.

**బడ్జెట్ అంచనా ఎంతంటే..**

బడ్జెట్ అంచనా రూ.2,27,974.99 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.1,80,475 కోట్లు అని మంత్రి బుగ్గన వెల్లడించారు. మూలధన వ్యయం రూ.32,293.39 కోట్లు కాగా.. వడ్డీ చెల్లింపుల కోసం రూ.8,994 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2018-19 బడ్జెట్‌తో పోలిస్తే తాజా బడ్జెట్‌లో 19.32 శాతం పెరుగుదల ఉందని చెప్పారు. రెవెన్యూ లోటు రూ.1778.52, ద్రవ్యలోటు సుమారు రూ.35,260 కోట్లు, జీఎస్‌డీపీలో ద్రవ్యలోటు సుమారు 3.3 శాతం ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన రెండంకెల వృద్ధిరేటుపై సమీక్షిస్తున్నామని బుగ్గన తెలిపారు. రెండంకెల వృద్ధి ఉంటే ప్రజలు ఇంకా పేదరికంలో ఎందుకున్నారో పరిశీలిస్తున్నామన్నారు.

**వైఎస్ఆర్ గృహ పథకానికి రూ.5వేల కోట్లు**

వైఎస్ఆర్ గృహ పథకానికి రూ.5వేల కోట్లు కేటాయించినట్లు మంత్రి బుగ్గన తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల కోసం రూ.1150 కోట్లు , కాపుల సంక్షేమానికి రూ.2000 కోట్లు, ఆటో డ్రైవర్ల ఆర్థికసాయం కింద రూ.400 కోట్లు, చేనేత కార్మికులకు వైఎస్ఆర్ భరోసా కింద రూ.200 కోట్లు, వైఎస్ఆర్ గ్రాంట్స్ కింద మత సంస్థలకు సహాయం కోసం రూ.234 కోట్లు, పారిశ్రామిక మౌలిక కల్పన కింద రూ.250 కోట్లు కేటాయించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మౌలిక అభివృద్ధి వనరుల కోసం రూ.200 కోట్లు, పారిశ్రామిక కల్పన కింద రూ.250 కోట్లు, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ.100 కోట్లు, చేపల జెట్టీలు, హార్బర్ల కోసం రూ.100 కోట్లు ప్రతిపాదించారు.

**మధ్యాహ్న భోజన పథకానికి రూ.1077 కోట్లు**

మధ్యాహ్న భోజన పథకానికి రూ.1077 కోట్లు కేటాయించారు. వైఎస్ఆర్ పాఠశాలల నిర్వహణ గ్రాంటు కింద 160 కోట్లు కేటాయించారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటశాలల నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించారు. రాష్ట్ర అభివృద్ధి పథకాల అంచనా వ్యయం రూ.92,050.05 కోట్లు కాగా.. ఎస్సీ సబ్‌ప్లాన్ కంపోనెంట్ కింద రూ.15000 కోట్లు కేటాయించామన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ కంపోనెంట్ కింద రూ.4988.52 కోట్లు,

తరువాయి 2లో..

## సున్నా వడ్డీ రుణాలపై సభలో వాగ్వాదం

### స్పీకర్ జోక్యంతో సద్దుమణిగిన సభ



అమరావతి: ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో రెండో రోజు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. వడ్డీలేని రుణాల చర్చలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై తెదేపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ.. మేం 150 మంది ఉన్నాం. మేమంతా లేస్తే మీరు మాట్లాడలేరు అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. సీఎం జగన్ వ్యాఖ్యలపై తెదేపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరుపక్షాల వాదనలతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. స్పీకర్ తమ్మినేని కల్పించుకొని పరిస్థితులను సద్దుమణిగించారు.

## సోమవారానికి అసెంబ్లీ వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి. శుక్రవారం సభ ప్రారంభం కాగానే.. నిన్నటి సభలో దుమారానికి కారణమైన సున్నా వడ్డీ రుణాల అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా గురువారం సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రస్తావించారు.

ఈ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభలో కాస్త గందరగోళం నెలకొంది. అనంతరం రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రూ.2,27,974.99 కోట్ల అంచనాలతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. అలాగే, మంత్రి బొత్స సత్యనారాయణ రూ.28,866.23 కోట్ల అంచనాలతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.



## ఎందుకు గొప్పలు..

### బాబు వైఖరిపై జగన్ నిప్పులు

అమరావతి: తానేదో గొప్పగా పథకాలు అమలు చేసినట్లుగా ప్రతిపక్షనేత చంద్రబాబు చెబుతున్నారని, ఆయన ప్రసంగాలు మొదటిసారిగా విన్నవాళ్లకు గొప్పగా చేశారని అనిపిస్తుందని సీఎం జగన్ ఆరోపించారు. వడ్డీలేని రుణాలపై చర్చ సందర్భంగా ప్రభుత్వం నుంచి తీసుకున్న దస్త్రాన్ని సభలో చదివి సీఎం వినిపించారు. 2014-15లో రూ.1186 కోట్లు కట్టాల్సి ఉంటే

తరువాయి 2లో..

## రైతు సంక్షేమానికే అంకితం

### రూ.28,866 కోట్లతో ఏపీ వ్యవసాయ బడ్జెట్

### రైతుకు వడ్డీలేని పంట రుణాలు

### నష్టపోయిన రైతుకు ప్రకృతి సహాయ నిధి

### ప్రతీ రైతు కుటుంబానికి వైఎస్ఆర్ రైతు భరోసా

### అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: రైతులకు దీర్ఘకాలంగా మేలు చేసేలా ముందుకు సాగుతున్నామని, రైతుల సంక్షేమానికి అంకితమవుతున్నామని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ.. సుదీర్ఘ పాదయాత్రలో సీఎం జగన్ రైతుల కష్టాలు చూసి చలించారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి అమలు చేస్తాం. కౌలు రైతులకు మేలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విపత్తులు వచ్చినప్పుడు రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నాం. ప్రభుత్వ రాయితీలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది అని బొత్స అన్నారు.

రైతుకు వడ్డీలేని పంట రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, సున్నా వడ్డీపై పంట

తరువాయి 2లో..

## రాజీనామా చేస్తారా..? ప్రజలకు క్షమాపణ చెబుతారా..?



అమరావతి: వడ్డీ లేని రుణాలపై చర్చ సందర్భంగా గురువారం సీఎం చాలా ఆవేశంగా మాట్లాడారని ప్రతిపక్ష నేత చంద్రబాబు అన్నారు. కానీ, తాము ఇష్టానుసారంగా కాకుండా దస్త్రాల ఆధారంగా మాట్లాడుతున్నామన్నారు. సున్నా వడ్డీకి రుణాలపై చర్చ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దస్త్రాల్లో ఉన్న సమాచారాన్ని సభలో చదివి వినిపించారు. వడ్డీలేని రుణాలు చెల్లించామని ధ్రువీకరిస్తూ అధికారులు జారీ చేసిన లేఖలను సభలో చూపించారు. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న వడ్డీలను కూడా చెల్లించామని గుర్తు చేశారు. నిన్న ముఖ్యమంత్రి నన్ను రాజీనామా చేయమని చెప్పారు. ఇప్పుడు నిజాలు చెప్పాం కదా.. ముఖ్యమంత్రి రాజీనామా చేస్తారా?లేదా ప్రజలకు క్షమాపణ చెబుతారా?అని ప్రశ్నించారు.




## కేంద్ర వైఖరికి నిరసనగా విజయసాయి వాకౌట్



ఢిల్లీ: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ విజయసాయిరెడ్డి ప్రైవేట్ బిల్లుపై రాజ్యసభలో చర్చించారు. బిల్లు వాపసు తీసుకోవాలని కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ కోరారు. బిల్లుపై ఓటింగ్ జరపాలని విజయసాయి పట్టుబట్టారు. రాజ్యాంగ సవరణ బిల్లు అయినందున సభలో సగంమంది సభ్యులు ఉండాలని వైస్‌చైర్మన్ చెప్పారు. బిల్లుపై ఓటింగ్ సాధ్యం కాదని మరోసారి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విజయసాయిరెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు.



# మారుమూల ప్రాంతాలకు మదర్ ఛారిటబుల్ ట్రస్టు సేవలు విస్తరించాలి

## బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : మారుమూల ప్రాంతాలకు కూడా మధర్ ఛారిట బుల్ ట్రస్ట్ సేవలు విస్తరించేలా చేయాలని కోరిన విశాఖ జిల్లా బిసి సెల్అధ్యక్షులు కొటాన రాము మండల కేంద్రంలో ఉన్న యు.పి స్కూల్ విద్యార్థులకు శుక్రవారం మధర్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, ప్లాన్క్‌లు పంపిణీకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ జిల్లా బిసిసెల్ అధ్యక్షులు కొటాన రాము, ఎంపిడిఓ రమేష్‌నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ మధర్ ఛారిటబుల్ చేస్తున్నసేవలో మారుమూల ప్రాంతాలకు విస్తరింప చేయాలని సంస్థ అధ్యక్షులువి.సత్యరాజు మాష్టారును కోరారు. సంస్థకు మా సహాయ సహకారాలు అందిస్తామని, సంస్థకు కావల్సిన స్థలాన్ని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ద్వారాకేటాయిస్తామని హామీ ఇచ్చారు.ఈ సంస్థ ప్రతీ నెలా పేదవారికి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయ మన్నారు. వృద్ధాశ్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. కర్రి బాబు మాట్లాడుతూ మధర్ ఛారిటబుల్ ట్రస్టుకుతన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులు ఈ స్కూల్లో ఎంత మంది ఉంటే అందరికీ ఒక జత బట్టలు ఇస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అనంతరం స్కూలు పుస్తకాలు, పెన్నులు, ప్లాన్కులు కొటాన రాము, ఎంపిడిఓ రమేష్‌నాయుడు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చెంనాయుడు, కర్రి బాబు, ఉపాధ్యాయప్రతినిధి బి.వి రమణ, హెచ్ఎమ్ ఆర్. సరోజని, ఉపాధ్యాయులు, వైసిపిస్టూడెంట్ అధ్యక్షులు హేమంత్, కె.సూర్య నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవీ ఆలయంలో శయన ఏకాదశి పూజలు



జనార్ధనస్వామికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



వాసవి అమ్మవారికి పసుపుకుంకుమ సమర్పిస్తున్న స్థానిక మహిళలు

చోడవరం : పట్టణంలోని వాసవి కన్యకా పర మేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల కోనకమల జనారధన స్వామి వారికి శయన ఏకాదశి(తొలి) సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. పూసర్ల రవీంద్ర దంప తులు, భక్తులు పాల్గొని జనార్ధనస్వామి ఉత్సవ మూర్తులకు పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం స్థానిక మహిళా మండలి సభ్యులు భగవద్గీత పారా యణ నిర్వ హించి, అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పిం చారు. దేవాలయ ఛైర్మన్ కలగర్ల శేషగిరిరావు, సెక్రటరీ పూసర్ల రమణ మూర్తి, నున్న నాగేశ్వరర రావు, యూత్ క్లబ్ సభ్యులు ఉప్పల చినరాజ లింగం గుప్తా, పసు మర్తి వెంకట్, పూసర్ల శ్రీరామ్, మూర్తి, రామకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఒక వ్యక్తి మృతి



నర్సీపట్నం : నర్సీపట్నం గుర్రాల రోడ్డు వద్ద బావిలో పడి వంటాకుల ఎర్రి నాయుడు అనే వ్యక్తి మృతి చెందాడు. నర్సీపట్నం టౌన్ ఎస్సై ఈశ్వరరావు తెలిపిన సమాచారం ప్రకారం వంటాకుల ఎర్రి నాయుడు అలియాస్ చిన్నబాబు(40) అనే వ్యక్తి పెయింటర్‌గా పని చేస్తాడని మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్నారు. ఈ నెల 9వ తేదీ మంగళవారం ఎప్పటిలాగే ఇంటి దగ్గర నుండి పనిలోకి వెళ్లి పని పూర్తి చేసి మధ్యాహ్నం భోజనానికి వచ్చి భోజనం చేసి బయటకు వెళ్లిన వ్యక్తి సాయం త్రం ఇంటికి రావడం కాకపోవడంతో మృతుని భార్య తమ బంధువులకు ఇంటికి వెళ్లాడని వాకబు చేయగా మృతుడి బంధువుల ఇంటికి కూడా వెళ్లలేదు. గురువారం రాత్రి రొంగల మారు నాయుడు అనే వ్యక్తి 27 వార్డు గుర్రాల రోడ్డు వద్ద గల బావిలో మృతదేహం ఉందని సమాచారం ఇవ్వడంతో మృతుని భార్య బంధువులు వెళ్లే గుర్తు పట్టారన్నారు. శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని వెలికి తీసి శవపంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రెండో రోజు ప్రశాంతంగా వాలంటీర్ల ఇంటర్వ్యూలు

మాకవరపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ వాలంటీర్ల ఇంటర్వ్యూలు రెండో రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 272 గ్రామ వాలంటీర్లకు గాను 1603 అభ్య ర్ధులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఎంపిడిఒ డి.అరుణశ్రీ, ఈవోపిఆర్‌డి తదితరులు పాల్గొన్నారు.

### అనంతగిరి మండల కేంద్రంలో

# వనం మనం కార్యక్రమం

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో వనం మనం కార్య క్రమంలో భాగంగా అనంతగిరి జూనియర్ కాలేజ్ మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మరియు ఆయన సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లో సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లా డుతూ మొక్కలు నాటడం వలన వర్షాలు పడి పంటలు బాగా పండుతాయి చెట్ల నుంచి ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సుధాకర్ తో పాటు స్టేషన్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరవాడ నూతన తహాశీల్దార్‌గా గంగాధరరావు



పరవాడ : పరవాడనూతన తహ శీల్దార్‌గా పొన్నాడ వరహలక్ష్మి నర శింహ గంగాదర్‌రావు శుక్రవారము బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో బీమిలి తహశీల్దార్‌గా పని చేసి ఎలక్షన్ డ్యూటీమీద విజయ నగరముజిల్లా బోగాపురములో పనిచేసి పరవాడ తహశీల్దార్‌గా విచ్చే సారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రభుత్వభూమిని అక్రమిస్తే ఎంతటివారైన సహించేదిలేదు అని అన్నారు.



**అనంతగిరి మండలంలోని గుమ్మ కోట, భీమ్ పోలు గరుగుబిల్లి, రొంపల్లి, కాశీపట్నం, పైనంపాడు వెంగడ, పంచాయతీలలో గ్రామ వాలంటీర్లకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించబడినవి. అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూలకు హాజరైనారు.**

# ఫిషింగ్ హార్బర్ లో పారిశుధ్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



విశాఖపట్నం : ఫిషింగ్ హార్బర్ లో పారిశుద్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్ రీమోడలింగ్ పై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన మత్యకారుల సంఘాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య హార్బర్ ఇటీవల సందర్శించడమైనదని , పారిశుద్యంపై చర్చించడం జరిగిందన్నారు. మత్స్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శితో 40 కోట్ల రూపాయల ప్రాజెక్టు పై ఇప్పటికే చర్చించడమైనదని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫిషింగ్ హార్బర్ నుండి ఎగుమతులు, దిగుమతులు విశాఖపట్నం నుండే ఎక్కువగా జరుగుతున్నాయని, పారిశుద్యం పనులు పై తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రధానంగా కాలువ ద్వారా డ్రైనేజి, వర్షం నీరు నగరం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చి హార్బర్ కు వచ్చి చేరుతుందని, సోలిడ్ వేస్టు వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. అంతర్గత ంగా ఉన్న రోడ్లను సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపాలని, హార్బర్ లో ఉన్న సమస్యలను గుర్తించాలని చెప్పారు. నగరంలో ఉన్న కాలువ నుండి వచ్చే నీరు ఒకే కాలువ ద్వారా హార్బర్ లో కలుస్తుందని, డ్రైనేజి లన్నింటిని కలిపి ఏ విధంగా చేయాలో జివియంసి స్మార్ట్ సిటీలో అనుభవజ్ఞులైన నిపుణులు ఉంటారని, వారిని ఏర్పాటు చేసుకొని క్షణ్ణంగా పరిశీలించి కలెక్షన్ పాయింట్లను సమగ్రంగా తరలించేందుకు పూర్తి స్థాయిలో ఫిషింగ్ హార్బర్ కు ఇబ్బంది లేకుండా వచ్చేనీటిని సేఫ్ గా మరలించేందుకు ఏజన్సీని నియమించాలని జివియంసి కమీషనర్ డా. జి. సృజనకు సూచించారు. అందుకు మత్స్యకార సంఘాలూ సహకరించాలని చెప్పారు. ట్రీట్ మెంట్ ప్లాంట్ పెట్టమని సంఘాలు చెప్పగా అందుకు ప్లాంట్ సరిపోదని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు ఒక గుర్తింపు ఉన్నదని, దానిని నిలుపుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హార్బర్ ను తరచు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వానికి తెలపనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన సమయంలో సమస్యలు తెలపనున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్ అసోసియేషన్ నాయకులు పి.సి. అప్పారావు మాట్లాడుతూ సీ ఫుడ్ ఎక్స్ పోర్టు మెటీరియల్, డీజల్ సబ్సిడీ, తదితర సమస్యలు గూర్చి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మత్యకార సంఘాల సమస్యల గూర్చి ప్రభుత్వానికి తెలియజేయాలని మత్స్య శాఖ జెడి ఆయన ఆదేశించారు. కోస్టల్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్స్ గౌ. అధ్యక్షులు మరియు మాజీ కార్పొరేటర్ బి. నీలకంఠం మాట్లాడుతూ ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా 10 ఎకరాల భూమిలో ఎగుమతులకు సంబంధించి కోట్ల రూపాయలతో అన్ని కాంపొనెంట్లతో ఒక ఎగుమతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆయిల్ పై సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిషింగ్ హార్బర్లో గతంలో మరమ్మత్తులకు స్థలం ఉండేదని, దానిని పోర్టు ట్రస్టు వారు తీసుకోవడం జరిగిందని, తిరిగి వేరే స్థలంను పోర్టు ట్రస్టు వారు కేటాయించారు కాని ఆ స్థలంను ఇంతవరకు అప్పగించలేదని నెట్ ఫిష్ ఎన్పిడి హనుమంతరావు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్థలం అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ జెడిని ఆదేశించారు. స్థలం అప్పగించింది లేనిది 10 రోజుల్లో జెడికి చెప్పాలని మత్స్యకార సంఘాలకు సూచించారు. హుద్ హుద్ కు హార్బర్ లో మునిగిన ట్రాలర్స్ ను ఇంత వరకు తీయలేదని చెప్పగా సమస్య కోర్టులో ఉందని పోర్టు డిప్యూటీ టి.ఎం. అవతారం నాయుడు కలెక్టర్ కు చెప్పగా సమస్యలను ఛైర్మన్ దృష్టిలో పెట్టాలని కలెక్టర్ సూచించారు. హార్బర్ లో డ్రెడ్జింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఇఇ జ్ఞానసుందరరావుని ఆదేశించారు. అందుకు సహకరిస్తామని మత్స్యకార సంఘాలు చెప్పారు. ఫిషింగ్ హార్బర్ లో ఒక్క ఫిషింగ్ బోట్లే ఉండాలని, కమర్షియల్ బోట్లు, ఒఎన్ జిసి, తదితర బోట్లు ఉన్నాయని డాల్ఫిన్ అసోసియేషన్ నాయకులు గంగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.

రోజు వారీ సమస్యలు తీర్చేందుకు వివిధ సంఘాల నుండి ఒక ప్రతినిధిని ఏర్పాటు చేసుకొంటే రోజువారీ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ మత్స్యకార సంఘాలకు సూచించారు. 11వ జట్టవద్ద లైట్లు, సి.సి. కెమేరాలు ఏర్పాటు చేయాలని, లేదంటే వివిధ సమస్యలు తలెత్తుతాయని మత్స్యకార సంఘాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఎ.సి.పి. దృష్టికి తీసుకువెళ్లాలని సి.ఐ.ని ఆదేశించారు. ఒక పోలీస్ బీట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దివీస్ నుండి వదులు తున్న కాలుస్యం సముద్రంలో కిలో మీటర్లలో వ్యాపిస్తుందని, దాని వలన సముద్రంలోని మత్స్య సంపద అంతరించిపోవడం వలన సముద్రంలో చేపలు దొరకడం లేదని, కెమికల్ ఫ్యాక్టరీలు సముద్రానికి దూరంగా ఉండాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. హార్బర్ లో కొన్ని జట్టీల వద్ద లైటింగ్ పూర్తిగా లేదని చెప్పగా హార్బర్ లో లైటింగ్, డ్రెడ్జింగ్ పోర్టు వారే చూసుకోవాలని, లైటింగ్ లేని ప్రాంతాల్లో తక్షణమే లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యలపై సంఘాలు కలెక్టరకు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రజా శ్రేయస్సే ప్రణాళికగా..

బీసీ సబ్‌ప్లాన్ కంపొనెంట్ కింద రూ.15,061.64 కోట్లు కేటాయించినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు.

**డ్వాక్రామహిళలకు రూ.1140 కోట్లు**

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కోసం బడ్జెట్‌లో రూ. 1140కోట్లు కేటాయించినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు. పట్టణ స్వయం సహాయక బృందాలకు వైఎస్ఆర్ వడ్డీలేని రుణం కింద రూ.648 కోట్లు కేటాయించామన్నారు. ఏపీఎస్ఆర్టీసీకి సహాయార్థం రూ.1000కోట్లు, రాయితీల కోసం రూ.500కోట్లు, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్‌కు రూ.260కోట్లు కేటాయించామన్నారు.

పౌర సరఫరాల శాఖకు బియ్యం రాయితీ కింద రూ.3000కోట్లు, బియ్యం తదితర సరకుల సరఫరాకు రూ.750కోట్లు, పౌరసరఫరాల కార్పొరేషన్‌కు ఆర్థిక సాయం కింద రూ.384 కోట్లు, గ్రామ వాలంటీర్ల కోసం రూ.720 కోట్లు, గ్రామ సచివాలయం కోసం రూ.700 కోట్లు, మున్సిపల్ వార్డు వాలంటీర్ల కోసం రూ.280 కోట్లు, మున్సిపల్ వార్డు సచివాలయాల కోసం రూ.180 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ఆర్ కల్యాణ కానుకకు రూ.300 కోట్లు, న్యాయవాదుల సంక్షేమ ట్రస్టుకు రూ.100కోట్లు, న్యాయవాదులకు ఆర్థిక సాయం కింద రూ.10కోట్లు, ఎస్సీలకు వైఎస్ఆర్ కల్యాణ కానుక కింద రూ.200కోట్లు, ఎస్టీలకు వైఎస్ఆర్ గిరి పుత్రిక కల్యాణ కానుక కింద రూ.45కోట్లు, మైనార్టీలకు వైఎస్ఆర్ షాదీ తోఫా కింద రూ.100కోట్లు కేటాయించినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు.

**అమ్మ ఒడి కోసం రూ.6,455.80 కోట్లు**

వైకాపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న అమ్మ ఒడి పథకం కోసం రూ.6,455.80 కోట్లు కేటాయించినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.1500 కోట్లు. మధ్యాహ్న భోజన పథకానికి రూ.1077 కోట్లు. వైఎస్ఆర్ పాఠశాలల నిర్వహణ గ్రాంటు కింద రూ.160కోట్లు, అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలల నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో కుక్-కం-హెల్పర్ గౌరవ వేతనాన్ని నెలకు రూ.1000 నుంచి రూ.3000కు పెంచినట్లు వెల్లడించారు. దీనికోసం రూ.1,077 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

పిల్లలకు సమకూర్చగల ఉత్తమ ఆస్తి నాణ్యమైన విద్యే. విద్యపై ఖర్చు చేసే ప్రతి రూపాయి మానవ మూలధన అభివృద్ధికి తోడ్పడుతుంది. అందువల్ల నిరుపేద కుటుంబానికి చెందిన ఏ తల్లీ తన పిల్లలను చదువు గురించి బాధపడకుండా చూసేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని బుగ్గన తెలిపారు. జగనన్న అమ్మఒడి పథకాన్ని గతంలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న పిల్లలకు వర్తింప చేయాలని నిర్ణయించామనీ అయితే, ప్రస్తుతం ఇంటర్మీడియట్ వరకు ఈ పథకం వర్తింపజేస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద ప్రతి విద్యార్థి తల్లికి రూ.15వేలు అందిస్తామని, దీని ద్వారా 43 లక్షల మంది తల్లులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

**అన్నిపాఠశాలల్లో ఆంగ్ల బోధన**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రవేశపెట్టబోతున్నామని బుగ్గన తెలిపారు. ఏపీ విద్యార్థులు రాష్ట్రంలోనే కాకుండా దేశ, అంతర్జాతీయంగా కూడా ఉద్యోగాల కోసం వెళ్లేందుకు వారి సమర్థతను పెంచడమే లక్ష్యంగా దీనిని అమలు చేస్తున్నామన్నారు.

**వందశాతం రీయింబర్స్‌మెంట్**

జగనన్న విద్యా దీవెన పథకం కింద అన్ని కులాల విద్యార్థులకు వంద శాతం ఫీజు రీయింబర్స్ మెంట్‌ను కల్పిస్తామని మంత్రి బుగ్గన వెల్లడించారు. అంతేకాకుండా ఆహారం, ప్రయాణం, హాస్టల్, పుస్తకాలు తదితర ఖర్చుల కోసం ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.20,000 అందిస్తామన్నారు. దీనికోసం రూ.4,962.3 కోట్లు కేటాయించామన్నారు.దీని ద్వారా రూ.15.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

## రైతు సంక్షేమానికే అంకితం

రుణాలు ఇవ్వడం రైతులకు పెద్ద ఊరటనిస్తుందని బొత్స అభిప్రాయపడ్డారు. ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతున్నందున ప్రకృతి సహాయ నిధిని ఏర్పాటు చేశామన్నారు. మొత్తం రూ.28,866.23 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు మంత్రి బొత్స వివరించారు. దీనిలో రెవెన్యూ వ్యయం రూ.27,946.65 కోట్లు కాగా.. పెట్టుబడి వ్యయం రూ.919.58 కోట్లుగా ఉన్నట్లు వివరించారు.

**వ్యవసాయ బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యాంశాలివే..**

రైతులకు విత్తనాల సరఫరాకు రూ.200 కోట్లు కేటాయింపు. ఎరువులు, పురుగు మందులు పూర్తిస్థాయిలో పరీక్షలు

ఉద్యానవన శాఖకు రూ. 1532 కోట్లు కేటాయింపు

ఆయిల్ ఫాం రైతులకు ధరల్లో వ్యత్యాసం తగ్గించేందుకు అదనంగా రూ.80 కోట్లు కేటాయింపు. ఆయిల్‌ఫాం తోటల సాగు ప్రోత్సాహానికి రూ.65.15 కోట్లు

ఉద్యాన పంటల సమగ్రాభివృద్ధికి రూ.200 కోట్లు

రైతులకు తుంపర, బిందు సేద్య పథకాల కోసం రూ.1105.66 కోట్లు

సహకార రంగం అభివృద్ధి కోసం రెవెన్యూ వ్యయం రూ.174.64 కోట్లు

సహకార రంగం అభివృద్ధి కోసం పెట్టుబడి వ్యయం రూ.60 కోట్లు

2019-20లో రైతులకు సహకార స్వల్ప కాలిక రుణాల కింద రూ.12వేల కోట్లు కేటాయింపు

రైతులకు సహకార దీర్ఘకాలిక రుణల కింద రూ.1500 కోట్లు, కౌలు రైతులకు రూ.1200 కోట్లు

ప్రతీ రైతు కుటుంబానికి వైఎస్ఆర్ రైతు భరోసా కింద రూ.12,500.ఈ పథకంతో రాష్ట్రంలో 64.07లక్షల మంది రైతు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది.

## ఎందుకు గొప్పలు..

రూ.44.31 కోట్లు చెల్లించి గొప్పగా చేశామని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 2015-16లో రూ.2238 కోట్లు కట్టాల్సి ఉంటే రూ.31 కోట్లు చెల్లించారు. 2016-17లో రూ.2354 కోట్లు కట్టాల్సి ఉంటే రూ.249 కోట్లు, 2017-18లో రూ.2703 కోట్లు కట్టాల్సి ఉంటే రూ.182 కోట్లు చెల్లించారు. 2018-19లో రూ.3069 కట్టాల్సి ఉంటే రూ.122 కోట్లు చెల్లించారు. ఐదేళ్లలో రూ.11,595 కోట్లు కట్టాల్సి ఉంటే రూ.630 కోట్లు చెల్లించి గొప్పగా చేశామంటున్నారు అని సీఎం ధ్వజమెత్తారు. రైతులకు వడ్డీలేని రుణాల కింద 5 శాతం ఇచ్చి గొప్పగా చేశామంటున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రబాబు మాట్లాడటం పూర్తయ్యాక నేను సమాధానం చెబుతున్నా. అధికారపక్షం నుంచి నేను ఒక్కడినే మాట్లాడుతున్నా. అసలు నా సమాధానం పూర్తి చేయకముందే ప్రతిపక్ష సభ్యులు అడ్డుతగులుతున్నారు. శాసనసభలో ఏ రోజూ ప్రశ్నోత్తరాలకు ముందు చర్చ జరగలేదు. ప్రతిపక్ష సభ్యులు కోరిన వెంటనే చర్చకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరాను. వడ్డీలేని రుణాల పేరుతో పొదుపు సంఘాలను చంద్రబాబు మోసం చేశారు. వడ్డీ లేని రుణాల కింద రూ.3,036 కోట్లు ఇవ్వకపోతే ఆ పథకం ఉన్నట్లా? లేనట్లా? రైతులు, పొదుపు సంఘాలను మోసం చేసి తానేదో గొప్పగా చేశానని చంద్రబాబు చెబుతున్నారు. వ్యవసాయ రుణాలు రూ.87,612 కోట్లు ఉంటే ఐదేళ్లలో రూ.15 వేల కోట్లు ఇచ్చారు. ఇలా అసత్యాలు చెబితే వచ్చే ఎన్నికల్లో తెదేపాకు 23 కాస్తా 13 మందికి పడిపోయే ప్రమాదం ఉంది అని సీఎం జగన్ అన్నారు.

# కార్పొరేట్ సామాజిక బాధ్యత' తో ప్రజా సంక్షేమం

## జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : పారిశ్రామిక సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా అందించే సేవలు మరిన్ని రంగాలకు విస్తరింప జేయాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ విషయమై జిల్లాలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం, జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పారిశ్రామిక సంస్థలు ఈ కార్పొరేట్ సామాజిక బాధ్యత విద్య, వైద్యం, పర్యావరణం, కాలుష్యం నివారణ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో ఎన్నో సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా మానవసేవే మాధవసేవ అనే సూక్తిని అనుసరించి హఠాత్తుగా ప్రముఖంగా నష్టం కలిగించే ప్రమాదాల నివారణకు, తక్షణ వైద్యం అందించేందుకు అవసరమైన సౌకర్యాలు వసతులు కల్పించే దిశలో ఆలోచించాల్సింది గా కోరారు. ప్రస్తుతం పాఠశాలలకు మౌలిక వసతులు, పుస్తకాల పంపిణీ, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ మొదలైన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అడ్వాన్స్డ్ లైఫ్ సెక్యూరిటీ సర్వీస్ కార్యక్రమాలను కూడా చేపట్టాలన్నారు. విశాఖపట్నంలో పలు జాతీయ పారిశ్రామిక సంస్థలు ఉన్నాయని వారు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన గిరిజన ప్రాంతంలో వైద్యం, విద్య సౌకర్యాలు మెరుగు పరిచే విధంగా ప్రభుత్వ యంత్రాంగం తో కలిసి పని చేయాలన్నారు. దీనికి వివిధ సంస్థల నుండి హాజరైన ప్రతినిధులు అనుకూలంగా స్పందిస్తూ హర్షధ్వానాలు చేశారు. కలెక్టర్ పిలుపు ననుసరించి తాము తప్పక సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామలింగరాజు, కాలుష్య నివారణ సంస్థ ఇంజనీరు లక్ష్మీనారాయణ, హెచ్పిసిఎల్ ఎన్టీపీసీ గంగవరం పోర్ట్ దివిస్ భారత్ పెట్రోలియం బ్రాండిక్స్ మొదలైన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐఐటిలో సీటు సాధించిన ఓక్రిడ్జ్ విద్యార్థి



విశాఖ సిటీః ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఈ ఏడాది బోర్డింగ్ విద్యార్థి ప్రాంజల్ భగత్ ప్రవేశ పరీక్షలో విజయం సాధించి ఐఐటీ ప్రవేశం అందుకోవడం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా ఉందని స్కూల్ డైరెక్టర్ నవీన్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లో మాట్లాడుతూ ప్రాంజల్ భగత్ విద్యార్థి సి.వి.రామన్ హౌస్ కెప్టెన్‌గా తన జట్టును అద్భుతమైన విజయాలు సాధించే దిశగా నడిపించింది అన్నారు. అనంతరం విద్యార్థి మాట్లాడుతూ ఓక్రిడ్జ బోర్డింగ్ అనుభవం స్కూలింగ్ అనుభవం తనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తన అభివ ృద్ధిలో ఎంతగానో తోడ్పాటునందించిన పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపాల్ బిజు బేబీ మాట్లాడుతూ భారతీయ విద్యా వ్యవస్థ అసాధారణమైన ఆలోచనాపరులను నాయకులను వ్యాపారవేత్తలను ప్రపంచానికి అందిస్తోంది అన్నారు. ఇందుకోసం విద్యావేత్తల విశాఖపట్నంలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ డే కం బోర్డింగ్ క్యాంపస్ భారతదేశంలోనే ఉత్తమ పాఠశాలల్లో సమానంగా విద్యార్థుల కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో స్కూల్ ఉధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాత కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి



డాబాగార్డెన్స్: ప్రస్తుతం యాత కులం బీసీ ఏ గ్రూపులో సీరియల్ నెంబర్ 33 గా నమోదై ఉన్నదని, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 27 ఎమ్మెల్యే నియోజకవర్గాలలో సుమారు తొమ్మిది లక్షల 50 వేలకు పైగా జనాభా ఉన్నట్లు తమ సర్వేలో తేలిందని కాబట్టి జనాభా ప్రాతిపదికన సీఎం జగన్ తమ హక్కుల, అభివ ృద్ధి, సంక్షేమ, ఆర్థిక, సహకార కార్పొరేషన్ ప్రకటించి తమకు న్యాయం చేయాలంటూ ఉత్తరాంధ్ర యాత శెట్టి బలిజ సంక్షేమ సాంస్క ృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు కోరారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూకరాజు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం గెలవడంలో తమ శెట్టి బలిజ కులస్తుల క ృషి ఎంతో ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెనుకబడిన జాతులలో తాము కూడా ఒకరని పేర్కొన్నారు. జగన్ సీఎం అయిన సందర్భంలోనైనా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న తమ కులస్తులకు న్యాయం చేయాలన్నారు. యాత కులస్తుల కార్పొరేషన్కు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పుట్టి పెరిగిన యాత కులం వారిని చైర్మన్గా నియమించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు లక్ష్మణరావు, సూరిబాబు, దేవుడు, కన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు



నర్సీపట్నంః శుక్రవారం నర్సీపట్నం తహశీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన జి.సురేష్ వేరే ప్రాంతానికి బదిలీ కాగా ఆయన స్థానంలో శ్రీనివాస్‌ను నియమించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దీనికి సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా చూడండి

**మూడవ జోన్ 24వ వార్డు కురుపాం మార్కెట్ వీధిలో పర్యటన**
**డెంగ్యూ నుండి కోలుకొన్న మహిళకు పరామర్శ**
**నీటిని నిల్వ లేకుండా ప్రజలు సహకరించాలి**
**మలేరియా వర్కర్లు ప్రతి బుధవారం ఇళ్లను సందర్శించాలి**
**దండుబజార్ వద్ద మురుగు పైపులైన్‌ను సరి చేయండి**
**జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం: జివియంసి పరిధిలో మలేరియా, డెంగ్యూ వ్యాధికారక దోమలు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మూడవ జోన్ 24వ వార్డులోని కురుపాం మార్కెట్ వసంతరావు వీధిలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా డెంగ్యూ నుండి కోలుకొన్న మహిళను పరామర్శించారు. మహిళకు జ్వరం, చికిత్స వివరాలను అడిగి తెలుసుకోన్నారు. చివరిగా కె.జి.హెచ్ మలేరియాగా నిర్ధారించి చికిత్స అందించారని వివరించారు. ప్రతి మహిళ ఇంటిలో నీటిని నిల్వ ఉంచకుండా డ్రైడే పాటించాలని తద్వార జ్వరాలు సోకకుండా ఆరోగ్య జీవనం గడపవచ్చని పేర్కోన్నారు. మలేరియా అధికారులు, సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా బ్రీడింగ్ పాయింట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. మలేరియా సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించాలని కోరారు. ప్రజలు ఇంటిలోని పాతవస్తువులు, డబ్బాలు, పనికిరాని సామగ్రి తొలగించాలని సూచించారు. అక్కడే ఒక మహిళకు చెందిన రెండు నీళ్ళకుండీలను పరిశిలించి నీటిలో లార్వాలను గమనించి వెంటనే నీళ్ళను పారబోశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. భూగర్భ విద్యుత్ పనులు పూర్తి అయినప్పటికి మట్టిని తొలగించడం లేదని, బారికేడింగ్ చేయడం లేదని తెలుపగా వెంటనే వారికి నోటీసునివ్వాలని ఆదేశించారు. దండుబజార్ లో ప్రహ్లాద కళ్యాణమండపంలో ఉన్న సిఆర్‌పిఎఫ్ క్యాంపు ఆఫీసు వారు అపారిశుధ్యానికి కారణమవుతున్నందున వారికి కూడా నోటీసులివ్వడం లేదా పరిశుభ్రం చేయడం ద్వారా అయిన వ్యయాన్ని వసూలు చేయాలని కోరారు. పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్,బయాలజిస్టు పైడిరాజు, ఏ.ఇ రాజు, ఇఇ గణేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం



చోడవరంః మండలంలోని గజపతినగరం గ్రామంలో గల లక్ష్మీగణపతి స్వామి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వల్లభవఝుల కృష్ణమాచార్యులు స్వామి వారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసరగ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఏరువాక నగదు పంపిణీ



చోడవరంః మండలంలోని గజపతినగరం గ్రామంలోని విశాఖ డెయిరీ పాల సంఘం రైతులకు శుక్రవారం ఏరువాక నగదును పంపిణీ చేశారు. పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు ఆధ్వర్యంలో డెయిరీ సూపర్‌వైజరు జి.అర్జునరావు చేతుల మీదుగా నగదును పంపిణీ చేశారు. 204 మంది సభ్యులకు 2,94, 346 రూపాయల నగదు, సుఖీభవ కార్డు కలిగిన 182 మంది పాడి రైతులకు 5 లీటర్ల సామర్థ్యం కలిగిన స్టీలు కేనులను పంపిణీ చేశారు. అలాగే ఆడారి అప్పారావు పాడిగేదె పశుభీమా నగదు 35 వేల రూపాయల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సి.ఈ.వో కోరుకొండ వెంకటేశ్వరరావు, సిబ్బంది బొడ్డేడ రామకృష్ణ, పాలక వర్గ సభ్యులు, తాతప్పారావు, ఆడారి హనుమంతరావు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప అలంకరణలో జగన్నాథస్వామి దర్శనం



చోడవరంః పట్టణంలోని బోళ్ళవీధి రామాలయం ఇంద్రద్యుమ్నం వద్ద జగన్నాథస్వామి వారి దశావతారాలలో భాగంగా శుక్రవారం విశ్వరూప అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం రామకృష్ణాచార్యులు, వేదపండితులు, అర్చకులు సుదర్శనం సీతారాహార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష అలంకరణ నిర్వహించి, ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. పట్టణవాసులతో పాటు, పరిసరగ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## జూలై 13 నుండి విశాఖ మ్యూజియంలో ఫోటో ప్రదర్శన

**మ్యూజియం క్యూరేటర్ యం.ఎన్.ఏ పాత్రుడు**

విశాఖపట్నం: విశాఖ మ్యూజియంలో జూలై 13, 14 తేదిలలో "నేచర్స్ ఎక్స్‌ప్రెషన్స్" శీర్షికతో కె.భాస్కరరావు ఫోటో గ్రాఫర్ చిత్రాల ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మ్యూజియం క్యూరేటర్ యం.ఎన్.ఏ పాత్రుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫొటో ప్రదర్శనను శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డైరక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ ప్రారంభిస్తారు. జూలై 13 వతేది ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారు. ప్రదర్శన రాత్రి 8 గంటల వరకు తెరచి ఉంచుతారు. మ్యూజియం వర్కింగ్ సమయంలో రెండు రోజులు తెరచి ఉంచుతారు. కావున ప్రజలు ఫోటో ప్రదర్శనను తిలకించి ప్రోత్సహించవలసినదిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## విశాఖ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరిస్తాం

**గృహనిర్మాణాలపై ప్రణాళికలు**
**ఢిల్లీలో ఎ.పి. అధికార ప్రతినిధి విజయసాయిరెడ్డి**

ఢిల్లీ : విశాఖలో 2005 అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల సమస్యను త్వరలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నమని ఢిల్లీలో ఎ.పి. అధికార ప్రతినిధి వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఎ.పి. ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎం.పి. విజయసాయిరెడ్డిని వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ ప్రతినిధులు కలిసి విశాఖలో జర్నలిస్టులు గృహాలు, ఇళ్ళ స్థలాల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు. కోట్లాది రూపాయలు చెల్లించి స్థలాన్ని అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చినప్పటికీ ఏళ్ళు గడుస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కాలేదని విజయసాయిరెడ్డికి వీరు వివరించారు. దీంతో పాటు ట్రిబుల్ బెడ్‌రూమ్, ఇళ్ళు కేటాయింపుల నిమిత్తం గత ప్రభుత్వంలో ధరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఆ తరువాత ఎటువంటి పురోగతి లేకుండా పోయిందని ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు విజయసాయిరెడ్డికి వివరించారు. వీటితో పాటు జర్నలిస్టులు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా పాలసీల ప్రీమియల మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.



వి.జె.ంఫ్. వినతులపై విజయసాయిరెడ్డి సానుకూలంగా స్పందించారు. దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వి.జె.ఎఫ్. అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, గిరిబాబులు విజయసాయిరెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంత అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేపాస్‌లు మంజూరు చేయాలని, సంబంధిత మంత్రిత్వశాఖకు వి.జె.ఎఫ్. వినతిపత్రం సమర్పించింది.

## ఐసిడిఎస్ సిడిపిఓగా జివి.రమణి

**నూతనంగా విధుల్లో చేరిన ముగ్గురు సూపర్‌వైజర్లు**



నర్సీపట్నంః మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నర్సీపట్నం ప్రాజెక్టు సిడిపిఓగా జివి.రమణి విధుల్లోకి చేరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సిడిపిఓ శ్రీకళను నక్కపల్లిలో అసిస్టెంట్ సిడిపిఓగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమణి మాట్లాడుతూ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రాజెక్టుకి మంచి పేరు తెస్తానని తెలిపారు. ప్రాజెక్టు సంబంధించి నూతనంగా ముగ్గురు సూపర్‌వైజర్లు డి.భాస్కరకుమారి, పి.సత్యవతి, కె.రామలక్ష్మిలు జాయిన్ అయినట్లు సిడిపిఓ రమణి తెలిపారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా సిహెచ్‌వి.మహేశ్వరరావు, టైపిస్టు వి.దేవి విధుల్లోకి చేరారు.

## ఎంపిడిఓగా జయమాధవి



నర్సీపట్నంః నర్సీపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఎన్.జయమాధవి విధుల్లోకి చేరారు. గతంలో ఈమె నర్సీపట్నంలో ఎంపిడిఓగా విధులు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలక్షన్ నిమిత్తం విజయనగరం జిల్లాలో విధులు నిర్వహించారు. అనంతరం ఆమె మళ్లీ నర్సీపట్నం ఎంపిడిఓగా విధుల్లోకి చేరారు. శుక్రవారం గ్రామ వాలంటీర్ల ఎంపికలో ఆమె పాల్గొన్నారు.

## ఐదుగురు కార్యదర్శులకు బదిలీ

కోటవురట్లః మండలంలో ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు బదిలీ అయింది. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. పికెపల్లి కార్యదర్శిగా పని చేస్తున్న దామోదరరావుకు చోడవరం మండలం భోగాపురం పంచాయతీకి బదిలీ కాగా కోటవురట్ల కార్యదర్శి సంజీవరావుకు నర్సీపట్నంలోని వేములపూడి, పందూరు కార్యదర్శి చంద్రశేఖర్‌కు ధర్మసాగరం బదిలీ అయింది. అలాగే యండపల్లి కార్యదర్శి శ్రీనివాసరావుకు నాతవరంలోని వైడిపేటకు, రాజుపేట కార్యదర్శి ఎల్.సత్యనారాయణకు రోలుగుంట మండలం కుసర్లపూడికి బదిలీ జరిగింది. కోటవురట్ల మేజర్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీరామ్మూర్తికి ఏటికొప్పాక బదిలీ చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



రోలుగుంటః పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి కోరారు. రోలుగుంటలో శుక్రవారం వనం మనం కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కల పెంపకాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటడం వల్ల భవిష్యత్‌లో మంచి గాలి, చల్లని వాతావరణం ఉంటుందన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎస్సై ఉమామహేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోనిపాలెంలో తాగునీటి కష్టాలు



గొలుగొండః మండలంలోని దోనిపాలెంలో వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటర్ ట్యాంకుకు విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీని వల్ల 300 మంది గిరిజనులు గ్రామానికి దూరంలో ఉన్న గెడ్డలో నీటిని తెచ్చుకొని తాగుతున్నారు. ఈ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నామని వారు వాపోతున్నారు. విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## గీతం వర్సిటీ ఆర్కిటెక్చర్ అడ్మిషన్లు ప్రారంభం




సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా నిర్వహిస్తున్న బిఆర్క్, ఎమ్.ఆర్క్ కోర్సుల అడ్మిషన్లకు కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభం అయింది. ఈ కోర్సులలో బిఆర్క్, అడ్మిషన్లను విద్యార్థులు జెఇఇ మెయిన్‌లో సాధించిన ర్యాంకు, నేషనల్ ఆపిట్యూడ్ టెస్ట్ ఫర్ ఆర్కిటెక్చర్ (నాటా) ర్యాంకు ఆధారంగా నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అతి తక్కువ కళాశాలలో మాత్రమే బిఆర్క్, ఎమ్ఆర్క్ కోర్సులు నిర్వహిస్తూ ఉండటంతో గీతంలో ప్రవేశాలకు విద్యార్థులు పెద్ద ఎత్తున హజరయ్యారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్ ప్రవేశ ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఆర్కిటెక్చర్ కోర్సును నిర్వహిస్తున్నామని, అంతర్జాతీయ స్టడీ టూర్ల ద్వారా విద్యార్థులకు ఆర్కిటెక్చర్ రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణ కాశీ, విద్యార్థులు , తల్లితండ్రులు పెద్దఎత్తున హజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల కోసం కౌన్సిలింగ్‌లో విస్తృత ఏర్పాట్లు చేశారు.

## ప్రాంగణ నియామకాల సందడి

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ నియామకాల సందడి ప్రారంభం అయింది. ఇంజనీరింగ్ విద్యార్థులకు తరగతుల మొదలు కావడంతో ప్రస్తుతం, నాలుగో ఏడాదిలోకి ప్రవేసంచిన విద్యార్థుల కోసం ప్రముఖ కంపెనీలు తాము ప్రాంగణ ఎంపికలు చేపట్టే తేదీలను ఖరారు చేశాయి. శుక్రవారం ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ నియామకపు బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి హజరై ఇంటర్యూలను నిర్వహించడంతో పాటు విద్యార్థులతో తమ సంస్థ కార్యకలాపాలపై ముందుస్తు సమావేశం నిర్వహించింది. మైక్రోసాఫ్ట్‌లో గీతం నుంచి ఎంపికైన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని నియామకపు బృందం తెలపడం విశేషం. కాగా భారీ వేతనాలను ఆఫర్ చేసే మైక్రోసాఫ్ట్ లో ఎంపిక కావడానికి విద్యార్థులను గత నెలరోజులుగా ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం సిద్దం చేస్తూ వస్తోంది. ఐటి రంగానికి అవసరమైన కోడింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.అలాగే ప్రముఖ ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తమ డిజటల్ అవసరాలకు గాను ఇటీవలే రాత పరీక్ష నిర్వహించింది. వీటితో పాటు మరికొన్ని సంస్థలు గీతంలో ప్రాంగణ నియామకాలు తేదీలను ఖరారు చేశాయి.

# విజయభాను

## సంపాదకీయం

### ప్లాస్టిక్ భూతం..

ఆస్ట్రేలియా నుంచి ఎనిమిది కంటెయినర్లలో వచ్చిన ప్లాస్టిక్ వృథా సామాగ్రిని తిప్పి పంపనున్నట్టు ఇండోనేషియా ప్రకటించడంతో మూడవ ప్రపంచ దేశాలను చెత్తకుప్పలుగా మారుస్తున్న ఆధిపత్య దేశాల పోకడను తిప్పికొట్టినట్టయింది. ఇండోనేషియా అధికారులు ఆ కంటెయినర్లను తెరిచి అందులోని పునరుపయోగం సాధ్యం కాని బూట్లు, ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలను, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసి చూపించి, ఈ 210 టన్నుల చెత్తనంతా తిప్పిపంపుతున్న స్పష్టంగా చెప్పారు. ఈ పదార్థాలు రిసైకిల్ చేయడానికి సాధ్యం కానివని వారు తెలిపారు. గత వారమే ఫ్రాన్స్ తదితర యూరప్ దేశాలకు 49 కంటెయినర్లను వెనుకకు పంపించింది. ఈ మధ్య ఆగ్నేయాసియా దేశాలు పెద్ద దేశాలు పంపుతున్న ప్లాస్టిక్ చెత్తనంతా తిప్పి పంపుతున్నాయి. మలేసియా మే నెలలో ఆస్ట్రేలియా తదితర దేశాలకు 450 టన్నుల ప్లాస్టిక్ చెత్తను ఆస్ట్రేలియాకు తిప్పి పంపింది. ఫిలిపీన్స్ గత నెలలో కెనడా నుంచి వచ్చిన 69 కంటెయినర్ల పునర్వినియోగ సాధ్యం కాని ప్లాసిక్‌ను తీసుకోవడానికి నిరాకరించింది. ఈ ప్లాస్టిక్ చెత్త పర్యావరణానికి, జలచరాలకు, స్థానిక ప్రజలకు హానికరంగా మారింది. నదులన్నీ చెత్తతో నిండిపోతున్నాయి. సముద్రాలలో చెత్త వేయడం వల్ల జలచరాల పొట్టలు ప్లాస్టిక్ వస్తువులతో నిండి హాని చేస్తున్నాయి. ఈ ప్లాస్టిక్‌లో హానికర పదార్థాలు ఉండటంతో ఈ చెత్తను కుమ్మరిస్తున్న గ్రామాలలో ప్రజలు రోగాల పాలవుతున్నారు. ఇండోనేషియా, థాయిలాండ్, మలేషియా దేశాలు యూరప్ దేశాలకు చెత్తకుప్పలుగా మారిన నేపథ్యంలో స్థానిక ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ప్లాస్టిక్ వృథా పదార్థాలను చైనా ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ప్రపంచ జనాభాలో 36 శాతం ఉన్న భారత్, చైనాలో 27 శాతం వివిధ రకాల చెత్త తయారవుతున్నది. అమెరికాతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ, ప్లాస్టిక్, ఇతర చెత్త విషయంలో భారత్ ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలె. ఈ వేస్ట్ భవిష్యత్తులో పెద్ద సమస్యగా ముందుకురానున్నది. అమెరికా వంటి పాశ్చాత్య దేశాలు కానీ, భారత్ వంటి వర్ధమాన దేశాలు కానీ తమ జీవన సరళిని, అభివృద్ధి విధానాలను మార్చుకోనంత కాలం ఇటువంటి సమస్యలు పరిష్కారం కావు. ప్లాస్టిక్ చెత్త పెద్ద సమస్యగా మారడంతో చైనా వీటి దిగుమతిని ఇటీవల నిలిపివేసింది. దీంతో పెద్ద దేశాలు ఆ భారీ చెత్త అంతా ఆగ్నేయాసియా దేశాలకు తరలిస్తుండటంతో అక్కడి దేశాలకు ఇదొక పెద్ద సమస్యగా మారింది. అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలు భారీ ఎత్తు న ప్లాస్టిక్ చెత్తను వర్ధమాన దేశాలకు తరలిస్తుండటం పెద్ద సమస్యగా మారింది. దీనిని అరికట్టడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దాదాపు రెండువారాల పాటు చర్చ సాగింది. జీవులకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ చెత్తను, హానికర పదార్థాలను అరికట్టడానికి చివరికి గత మే నెల పదవ తేదీన ఒప్పందం కుదిరింది. ఇతర దేశాలకు హానికర రసాయనాలు ఇతర పదార్థాలు తరలించకుండా అరికట్టడానికి గతంలోనే బేసల్ ఒడంబడిక అంటూ ఒకటి ఉన్నది. ఇప్పుడు ప్లాస్టిక్ చెత్తను కూడా ఈ బేసల్ ఒడంబడిక పరిధిలోకి చేర్చారు. ఈ ఒప్పందం ప్రకా రం ఇతర దేశాలకు ప్లాస్టిక్ చెత్తను తరలించే దేశాలకు అవి ఎక్కడకు చేరుతున్నాయో గమనించవలసిన బాధ్యత కూడా ఉంటుంది. ఈ ఒప్పందానికి దాదాపుగా ప్రపంచ దేశాలన్నీ అంగీకారం తెలిపాయి. ఒక్క అమెరికా మాత్రం వ్యతిరేకిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఎక్కువ చెత్త యురోపియన్ దేశాల్లో తయారవుతున్నది. ఒక దేశంగా విడిగా చూస్తే అమెరికాలో ఎక్కువ చెత్త ఉత్పత్తి అవుతున్నది. ఈ పెద్ద దేశాలు బయటపడేసే ప్లాస్టిక్ చెత్తను వర్ధమాన దేశాల ప్రైవేటు సంస్థలు కొనుక్కుంటాయి. ఇక్కడి ప్రభుత్వాలు చూసీ చూడనట్టు వ్యవహరిస్తాయి. ఈ ప్లాస్టిక్ చెత్తలో కొంత పునరుపయోగానికి పనికివస్తుంది. కానీ దానితో పాటు దాదాపు 90 శాతం పనికిరానిదీ, హానికరమైందీ ఉంటుంది. మే నెలలో ఐక్యరాజ్యసమితి ఒప్పందం ప్రకారం ఏదైనా దేశంలోని ప్రైవేటు సంస్థకు చెత్త తరలించాలన్నా అక్కడి ప్రభుత్వం అంగీకారం ఉండాలె. ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది కనుక ప్రభుత్వం అంగీకరించదు. ఈ ఒప్పందం కుదిరినప్పటికీ, ఆయా దేశాలపై ఒత్తిడి తెచ్చి చెత్తను తరలించాలని అమెరికా భావిస్తున్నది. మలేషియాకు బ్రిటన్, అమెరికా, జపాన్, చైనా, కెనడా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, జర్మనీ, నార్వే, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి వేలాది టన్నుల చెత్త వచ్చి పడుతున్నది. దీనిని తిప్పి పంపుతామని ఇప్పుడు మలేషియా ప్రభుత్వం ప్రకటించింది. పెద్ద దేశాల నుంచి చెత్త వచ్చి చేరుతున్న దేశాలలో భారత్ కూడా ఉన్నది. ఇప్పుడు ప్రజలలో అవగాహన పెరుగడంతో పెద్ద దేశాలకు చెత్త తరలించ డం పెద్ద సమస్యగా మారింది. ప్రపంచంలో అమెరికా జనాభా నాలుగు శాతమే ఉంటే అక్కడ పన్నెండు శాతం చెత్త తయారువుతున్నది.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



అనకాపల్లి : కాలేజీ బీసీ హాస్టల్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థి సంఘం నాయకులు ఎం. నానాజీ, డిమాండ్ చేసారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున విద్యార్థులు దర్నా నిర్వహించారు. చాలీ చాలని గదులు మెనూ ప్రకారంగా భోజన సదుపాయం లేకపోవడం వంద మందికి ఒకే స్నానాల గది, వంటి ఎన్నో సమస్యలతో గత మూడేళ్లుగా బీసీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నామని, ఆవేదన వ్యక్తం చేసారు. హాస్టల్ విద్యార్థులు సమస్యలు పలుమార్లు ఆర్డీవో ఏబిసి డబ్ల్యుఓ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కరించలేదన్నారు. విద్యార్థులు ఎం. నానాజీ, ఎస్. సాయిరాం, ఎస్. మహేష్, సిహెచ్ రవి, ఎం. నర్సింగరావులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాలేజీ బీసీ బాయస్ వసతి గృహం గవరపాలెం నూకాలమ్మ ఆర్చ్‌వద్ద మూడేళ్ల క్రిందట అద్దె భవనంలో పెట్టారని, వంద మంది విద్యార్థులకు చాలీచాలని ఇరుకు గదులు ఉన్నాయన్నారు. ఒకే గదిలో 15 మంది పడుకుంటున్నామని, వంద మందికి ఒకే ఒక బాత్‌రూమ్‌తో సరిపెటుకున్నామని, విద్యార్థులను పశువులకన్నా హీనంగా అధికారులు చూస్తున్నారని, వారు అన్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో హాస్టల్‌లో బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నామని, ప్రశాంతంగా చదువుకోవడానికి వసతి సౌకర్యాలు లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే డ్రైనేజీ పక్కనే త్రాగునీటి మోటార్ ఉండడం వలన కలుషిత త్రాగునీరును తాగుతున్నామని, పలు అనారోగ్యాలను ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన విద్యార్థులు సమస్యను పరిష్కరించలేదని దీనితో దిక్కుతోచని పరిస్థితిలో రోడ్డు ఎక్కవలసి వస్తుందని విద్యార్థులు తెలిపారు. బీసీ హాస్టల్‌ను వెరొకచోట మర్చాలని మెనూ ప్రకారంగా భోజనం పెట్టాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, హెచ్చరించారు. ప్లేకార్డులు, కంచాలతో నినాదాలు చేసారు. ఆర్డీవో సూపరిడెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## తహశీల్దార్ల బది'లీలలు'



విజయనగరం : జిల్లాలో 43 మంది తాహసిల్దార్లకు, 46 మంది డిప్యూటీ తాహసిల్దార్లకు బదిలీలు జరిగాయి. లోకల్ డివిజన్‌లోనే పోస్టింగులు ఇవ్వడంపై ఎన్నో అభ్యంతరాలు వచ్చాయి. అయితే ముఖ్యమంత్రి డివిజన్‌మార్చి ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల ముందు ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న తాహసిల్దార్లను పక్క జిల్లాలకు బదిలీలు చేయగా, వారి స్థానంలో శ్రీకాకుళం, విశాఖ నుంచి అనేక మందికి ఇక్కడకు వచ్చారు. ఇప్పుడు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు మరలా జిల్లాకు వస్తున్నారు. వీరితో పాటు 33 మంది ఆర్.ఐలు కూడా బదిలీల పర్వంలో ఉన్నారు.అయితే డివిజన్‌లో తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడంలో రాజకీయొత్తిడులు పనిచేస్తున్నాయని, పెద్దల అండ ఉన్నవారు అదే డివిజన్‌లో బదిలీపై రావడంతో బదిలీలపై సర్వాత్రా విమర్శలు వస్తున్నాయి. విజయనగరం డివిజన్‌కు చెందిన వారికి జిల్లా కలక్టరేట్‌లో నియామకాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. దాంతో ఇతర డివిజన్ వారు ఇక్కడకు బదులు వేరే ప్రాంతాలకు బదిలీ కావలసివస్తున్నాది. జిల్లాలో కురుపాం... డి.యల్లారావు, జి.ఎల్.పురం... బి.రత్నకుమార్, కొమరాడ..యం.రాజకుమారి, గరుగుబిల్లి రిఫిజాన్, సీతానగరం.. బి.రామస్వామి, బలిజిపేట... సిహెచ్.లక్ష్మణ ప్రసాద్, బొబ్బిలి... పి.గణపతిరావు, ఆర్.బి. పురం...ఐ.శేష గిరిరావు, బాడంగి.. బివిఎస్.సీతారామయ్య, పాచిపెంట... ఎం.వి.రమణమూర్తి, మక్కువ...డి.వీరబభ్ర రావు, గజపతి నగరం... ఎం.అరుణకుమారి, దత్తిరాజేరు... కెబిఎస్.భాస్కరరావు, బొండపల్లి...వైఆర్.పాణి, గంట్యాడ... డి.శేఖర్, జామి... డి.భాస్కరరావు, చీపురుపల్లి.. పి.బి.శ్యామసుందర్, మొరకముడిదాం...డి.బాపిరాజు, గరివిడి...కె.సుభాస్‌బాబు, గుర్ల...జికల్పవల్లి, నెల్లిమర్ల.. జి.రాము, ఎంకాడ...పి.రామకృష్ణ, భోగాపురం... జి.అప్పల నాయుడు. పిరేగ...ఎన్.భాస్కరరావు, విజయ నగరం...జిఎస్ఎస్ఆర్.మూర్తి, ఎస్.కోట...ఎల్.రామారావు, కొత్తవలస... బి.పద్మావతి, ఎల్.కోట...ఎం.సురేష్, వేపాడ: డివి.రమణ కాగా కలక్టరేట్‌లో ఇంకా కొందరి పోస్టింగులు అయ్యాయి.

## కనకాలపేటలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంత యత్నములు

యానాం : స్థానిక కనకాల పేటలోని జమ్ముబాడివలోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసుకునేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సుమారు 0.08 సెంట్లు భూమి వున్నాదన్నారు. భూమి లోతట్టు ప్రాంతం దీనికి చేర్చి కనకాలపేట రామాలయం, పోలేరమ్మ దేవస్థానములకు చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రాంత సర్వే నెంబరు 124/2 గల సుమారు 1.80 సెంట్లు భూమి వుందన్నారు. మే, జూన్‌లలో ఈ భూములను కనకాలపేట రామాలయం దేవస్థానం కమిటీ సభ్యులు ఎటువంటి అనుమతులు లేకుండా దౌర్జన్యంగా సుమారు 5 అడుగుల ఎత్తు వరకు భట్టితో ఎత్తు వేసినారు. ముందుగా పుదుచ్చేరికి చెందిన ప్రభుత్వ స్థలమును అనధికారంగా పదకొండు భాగములుగా చేసి ఆ భాగములను అనాధకర, లాలూచి వేలం ద్వారా అమాయక ప్రజలకు అంటగటివ్ట ఆ విధంగా వచ్చే సొమ్ములను స్వాహా చేయు ప్రయత్నములో సుమారు 17మంది వద్ద వేలం పాడుకొనుటకు అవకాశంగా 10వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. త్వరలో ఆ వేలం పాట ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

చట్ట వ్యతిరేక చర్యల వలన అమాయక ప్రజలను మోసపోవటమే కాకుండా విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం వుందని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి బాదితులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

### అప్పన్నను దర్శించుకున్న గురుదేవా ఛారిటబుల్ ట్రస్ట్ బృంద సభ్యులు



సింహాచలం : సింహగిరిపై వేంచేసియున్న శ్రీసింహాద్రి నాధున్ని శుక్రవారంనాడు కొత్తవలస మంగళపాలెం గ్రామానికి చెందిన గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ చెందిన సుమారు 500 మంది బృంద సభ్యులు కాలినడకన స్వామిని దర్శించుకున్నారు. మేళతాళములు మంగళ వాయిద్యాలతో సింహగిరికి చేరుకున్న వీరు అనంతరం 50 మంది మహిళా బృందం సింహగిరిపై కోలాటం ఆడిపాడారు. సింహగిరికి చేరుకున్నవీరికి దేవస్థానం వారు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదములు అందజేశారు.

## శ్రీసత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు



గాజువాక: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా జీవీయంసీ 50వ వార్డు రాజీవ్ మార్గ్‌లో కొలువైన గ్రామదేవత సత్తెమ్మతల్లి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పండగ పర్వదినాన్ని పురష్కరించుకొని సత్తెమ్మతల్లి అమ్మవారిని ఆర్చకులు శాఖాంబరిఅమ్మవారిగా అలంకరణ చేసారు. తెల్లవారుజామునుంచే పరిసరప్రాంత భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సతీమణి రాధ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గివుండాలని అన్నారు. తొలిఏకాదశినాడు దైవాలను దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు. ప్రతీ ఏడాది ఆశాడ మాసంలో వచ్చే తొలిఏకాదశినాడు అమ్మవారిని అన్నిరకాల కూరగాయలతో అలంకరించి భక్తులకు దర్శినమిచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ ప్రతినిదులు సూరిశెట్టి శివ, కోటి, నాయుడు హరినాథ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దాల అప్పారావు, జగదీష్, ఇరోతి గణేష్, మంజుల, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, మళ్ళా అప్పలనాయుడు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబడ్జెట్‌లో న్యాయవాదుల సంక్షేమమం కోసం రూ. 100కోట్లు కేటాయించడం హర్షనీయం



గాజువాక: ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో న్యాయవాదులు సంక్షేమంకోసం రూ. 100కోట్లు కేటాయించడం హర్షనీయమని ప్రముఖ న్యాయవాధి గాజువాక బార్ అసోషియేషన్ అద్యక్షులు లింగంపల్లి శ్రీనివాస సత్యన్నారాయణ శుక్రవారం హర్షం వ్యక్తం చేసారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు ప్రక్టీసు మొదలు పెట్టే తొలినాళ్ళలో మొదటి మూడు సంవత్సరాలు నెలకు రూ.5వేలు చొప్పున స్టయిఫండ్‌గా ఇచ్చి వారిని ప్రాక్టీసులో నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకున్న ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికు కృతజ్ఞతలను తెలిపారు. దీనికోసం సుమారు రూ. 100 కోట్లు కేటాయించి న్యాయవాదుల పట్ల ఆయనకున్న అభిమానాన్ని చాటారని ఆనందం వ్యక్తం చేసారు.

స్వాతంత్ర్యం వచ్చాక న్యాయవాదుల పట్ల శ్రద్ద చూపిన ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని కొనియాడారు. మరిన్ని కార్యక్రమాలతో న్యాయవాదుల అభివృద్దికి, సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## వీ టీం వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ గ్రాండ్ ఫినాలే



ఫైనల్ ట్రోఫీని ఆవిష్కరిస్తున్న వీ-టీం సభ్యులు

విశాఖ సిటీః ఈ పోటీలకు విచ్చేసిన ప్రతి విద్యార్థికి వండర్ బుక్ అఫ్ రికార్డు ప్రశంసా పత్రం. ముఖ్య అతిధిగా విచ్చేయుచున్న పర్యాటక శాఖా మంత్రి అవంతి శ్రీనివాసరావు. భారత దేశ ప్రముఖ ఈవెంట్ మానేజిమెంట్ సంస్థ ఐన వీరుమామ సంస్థ నిర్వహిస్తున్న ఈ పోటీలకు అవంతి శ్రీనివాసరావు, ఎం .పి ఎం.వీ.వీ .సత్యనారాయణ, కలెక్టర్ వినయ్ చాంద్, జి వీ ఎం సి కమీషనర్ జంట శ్రీజన, డీ ఈ ఓ లింగేశ్వర రెడ్డి హాజరయ్యి బహుమతి ప్రదానం చేస్తారు. సూపర్ సింగం సాయి దేవా వాగ్దేవి కి ఐకానిక్ కిడ్ పురస్కార ప్రధానం చేయనున్నారు.

# చంద్రయాన్-2 విజయవంతమయితే చంద్రుని గుట్టు తెలుస్తుంది



గాజువాక: భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ద్వారా చంద్రుని గుట్టు విప్పేందుకు ఈ నెల 15వ తేదీన నింగిలోనికి ప్రవేశ పెడుతున్న ఉపగ్రహం జిఎస్-ఎల్‌వి మార్క్-3 వాహకనౌక (రాకెట్ )చంద్రయాన్-2 వియజవంతంమవ్వాలని కోరుతూ మల్కాపురం ప్రభుత్వ పాఠశాలలో రాకెట్ నమూనాను ప్రదర్శించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ చంద్రునిపై రహస్యాలు కనుగొనేందుకు చంద్రయాన్-2ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అగ్రరాజ్యాలైన అమెరికా, చైనా, రష్యాలతో పాటు భారత దేశం రాకెట్ ప్రయేగాలద్వారా విజయం సాధిస్తూ నింగిలోని తమ సత్తాను చాటుతుండడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. అగ్రదేశాలకు తీసిపోని విధంగా స్వయంగా మన దేశంలోనే స్వంత సాంకేతకతతో రాకెట్‌ను ప్రయోగించి విజయవంతం చేయడం ప్రపంచదేశాలకు సైతం సవాల్‌గా నిలుస్తుందని అన్నారు. శ్రీహరికోటలో ఆదివారం తెల్లవారు జామున చంద్రయాన్-2 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని, ఇది విజయవంతం అయితే చంద్రునిపై పట్టు సాధించవచ్చునని అన్నారు. చందమామపై చివరిసారిగా వ్యోమగాములు కాలుపెట్టి 45సం.దాటాయని ఇంతవరకు తిరిగి మళ్లీ మూన్ జోలికి వెళ్ళలేదు ఇప్పుడు ఇస్రో సహా పలు అంతర్జాతీయ పరిశోధన సంస్థలు చంద్రుని రహస్యం తెలిసికునేందుకు సిద్దమయ్యాయని అన్నారు. అమెరికా 2024లో చందమామపై వ్యమోగాములను పంపేందుకు సిద్ధమవుతుందనిఅన్నారు. చందమామ దక్షిణ దృవం పై అమెరికా నాసా వాళ్ళు కాలు పెట్టబోతున్నారని, సరిగ్గా ఇదే సమయంలో అదే దక్షిణ దృవంపై ఇస్రో కూడా పరిశోదనకు సిద్దమయ్యిందని అన్నారు.

ఈ రాకెట్‌లో ప్రధానంగా మూడు పరికరాలు అర్బిటర్, ల్యాండర్, రోవర్‌లు ఉండనున్నాయని, చంద్రయాన్-2వ్యవస్థ మొత్తం బరువు 3,447కేజీలు కాగా, దీనిలోని ఒక్క ప్రొపెల్లర్ బరువే ఏకంగా 1,179కేజీలుంటుందని అన్నారు.

ఇది ఒక సారి ప్రయోగం చేస్తే స్వతంత్రంగా వ్యవహరిస్తూ ముందుకుపోతుందని అన్నారు. 2019 సెప్టెంబర్ 6లేదా 7తేదీలలో ల్యాండర్ చంద్రుడిపై దిగుతుందని వెల్లడించారు. చంద్రయాన్ ప్రొజెక్ట్ ఖరీదు సుమారు రూ. 603కోట్లు ఉంటుందని ఇది మొత్తం ఇస్రోచైర్మన్ డా.కె.శివన్ పర్యవేక్షణలో భారత శాస్త్ర వెత్తలు విశేష కృషి చేస్తున్నారని, వారికి భారతీయులందరూ కృతజ్ఞతలు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు సుబ్బారావు, రామారావు, ఉపాద్యాయినులు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రూ.15వేలు సహాయం

యానాం : స్థానిక ఫరంపేటలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులకు అదిద్రావిడంశాఖ ఎడి లంక లోవరాజు అంత్యక్రియల నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఫరంపేటలో పియ్యాల రాణి(41) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం క్రింద ఈ సహాయం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ గ్రామ పెద్దలు, మహిళలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నహుండీ లెక్కింపు

## *75 లక్షల 94 వేల ఆదాయం*

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు సింహగిరిపై శుక్రవారం నాడు దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 18రోజులుకు గాను 75 లక్షల 94వేల 619రూపాయలు నగదురూపంలో చేకూరగా బంగారం 0.115. 300 గ్రాములు వెండి 07.410.000 కేజీ లు విదేశీ కరెన్సీ కతర్ సెంట్రల్ బ్యాంక్ 501 రియాద్స్ సింగపూర్ 2డాలర్లు బాంక్ అఫ్ మలేషియా 17ఆర్ ఎం సింగపూర్ 20డాలర్లు ,సౌదీ 13 రియాద్స్ ,ఆస్ట్రేలియా 380 డాలర్స్ చేకూరాయి ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈ ఓ కె .రామచంద్రమోహన్ పర్యవేక్షణలో సిబ్బంది మరియు స్వచ్చంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొనిరి .





# బ్రాహ్మణులందరూ సీఎం జగన్‌కు రుణపడి ఉంటారు




డాబాగార్డెన్స్: బ్రాహ్మణు లకు చట్ట సభలలో అవకాశం కల్పించి, శాసన సభలో ఉప సభా పతిగా కోనా రఘుపతి కి అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి వై.స్.జగన్మోహన్ రెడ్డికి యావత్ బ్రహ్మణ్యం వైసీపీ పార్టీ కి రుణపడి వుతుందని ఎపిబిఎస్ఎస్ఎస్ ఉత్త రాంధ్ర కోఆర్డినేటర్ ఎం.స్.స్. శ్రీనివాస్ తెలిపారు.వైసీపీ పార్టీలో 9 ఏళ్ళుగా పనిచేస్తూ, వైసీపీ రాష్ట్ర బ్రాహ్మణ అధ్య యన కమిటీ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడచిన 5 ఏళ్ళ నుంచి 13 జిల్లాలలో బ్రహ్మణ్యాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మరలించడం లో కీలక పాత్ర పోషించి,రాష్ట్రంలో దిగువ స్థాయిలో బ్రాహ్మణ సమస్యలు తెలిసిన వ్యక్తిగా,వై.సీ.పి విదేయుదిగా 9 సంవత్సరాల నుండి పార్టీకి విశిష్ట సేవలు అందిస్తోన్న ఎపిబిఎస్ఎస్- ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొనూరు సతీష్ శర్మకు బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని,ఉపసభాపతి కోనా రఘుపతి, శాసన సభ్యులు మల్లాది విష్ణు లను కోరుతున్నాం అని పత్రికా ముఖంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎపిబిఎస్ఎస్ఎస్ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ ఎం.స్.స్. శ్రీనివాస్, రాష్ట్ర ముఖ్య సలహాదారు కే. పి.ఈశ్వర్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా కోఆర్డినేటర్ రాజు నారాయణ పాణిగ్రాహి, బ్రాహ్మణ సంఘ సభ్యులు త్రినాధ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ ఆపాలి

## సీపీఎం నాయకులు కిల్లో సురేంద్ర

అనంతగిరి : (అరకులోయ నియోజకవర్గం) బలవంతపు భూసేకరణ ఆపాలి,గిరిజనులు ఆమోదం లేకుండా భూసేకరణ చేయరాదు. సాగులో లేరని ప్రభుత్వం ఎందుకు భూములు తీసుకోకూడదని ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కు తీసుకోవాలి." సీపీఎం. అరకువెలి మండలం కొత్తబల్లుగుడా పంచాయితీ పాత బల్లుగుడా, బొందుగుడా, పూజరిగుడా, కీల్లోమామిడి వాల్ల గ్రామస్తులు సాగులోఉన్న భూములను సాగులో లేరని ప్రభుత్వం ఎందుకు తీసుకోకూడదని ఆయా గిరిజనులకు ఇచ్చిన నోటీసులు వెనక్కుతీసుకోవాలని.గిరిజనుల ఆమోదం లేకుండా బలవంతపు భూసేకరణ సెయ్యారాదని సిపిఎం డిమాండ్ చేస్తుంది.ఆయా గ్రామ గిరిజనులకు 2008 లో ప్రభుత్వం డి.పట్టాలు మంజూరు చేసింది. అప్పటినుండి గిరిజనులు ఆయభూములలో సాగుసేస్తూ జీవిస్తున్నారు.జులై 7 వ తేదీన రెవిన్యూ అధికారులు సాగులో లేనం దున ప్రభుత్వం భూములు తీసుకుంటుందని నోటీస్ ఈవ్వడన్నీ సీపీఎం వ్యతిరేకిస్తుంది.ఏజెన్సీ ప్రాంతంలో భూసేకరణ జరపాలంటే గ్రామసభ అనుమతి తీసుకోవాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పట్టాదారులకు, సాగుదరులకు పరిహారం ఈవ్వాల్సివుంది ఈనిబంధనలు పాటించకుండా 60 మంది రైతులు నుండి 98 ఎకరాలు భూములు సేకరణ చెయ్యడాన్ని గిరిజనులు వ్యతిరేకిస్తు న్నారు. ప్రభుత్వం బాలవంతపు భూసేకరణ చేయరాదని, గిరిజనులు ఆమోదంతోనే భూసేకరణ చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది.ఈరోజు పాత బల్లుగుడా గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వం ఇచ్చిన నోటీస్‌లను పరిశీలించదమైనది.ఈ కార్య క్రమంలో సిపిఎం రాష్ట్రకమిటి సభ్యులు కీల్లోసురేంద్ర, మండల కార్యదర్శి కె.రామారావు. గ్రామస్తులు కె.సోమా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మెగా వనం-మనం



చోడవరం : చోడవరం పోలీస్ సర్కిల్ పరిధిలో మెగా వనం-మనం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం స్టేషన్ ఎస్.ఐ.లు లక్ష్మీనారాయణ, ఎస్.ఏ.మునాఫ్, టి.దివ్య పోలీస్ సిబ్బందితో కలసి సి.ఐ.కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. హెచ్.సిలు సత్యనారాయణ, నాగేశ్వరరావు, సాగర్, హోంగార్డులు రాజు,ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రామ వాలంటీర్లకు ఇంటర్వ్యూలు



సబ్బవరం : మండల కేంద్రంలోని ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన గ్రామ వాలంటీర్ల నియామకాలు రెండవ రోజు శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. మండలంలోని గొటివాడ, రాయపుర అగ్రహారం, బొదివలస, టెక్కలిపాలెం, బాటజంగాలపాలెం పంచాయితీ లకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. గొటివాడ నుండి 39 మంది నిరుద్యో గులు, రాయపుర అగ్రహారం 21 మంది, బొదివలస 46 మంది, టెక్కలిపాలెం 40 మంది, బాటజంగాలపాలెం 34 మంది నిరుద్యోగులు హాజర య్యారు. మొత్తం 5 గ్రామాల నుండి 180 మంది ఇంట ర్వ్యూలకు హాజరయ్యారు. వీరిని మండల అధికార్లు 3 టీమ్ లుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో తహ శీల్ధార్ కె.రమాదేవి,ఎంపిడిఓ రమేష్‌నాయుడు, ఈఓఆర్‌డి ఎమ్.ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరం ఈఓఆర్‌డిగా ప్రేమ్‌సాగర్



సబ్బవరం : సబ్బవరం ఈఓపి ఆర్‌డిగా ఎమ్.ప్రేమ్‌సాగర్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఈఓపిఆర్‌డి కె.సూర్యనారాయణరాంబిల్లికి బదిలీ చేసారు. నూతనంగా వచ్చిన ఎమ్.ప్రేమ్‌సాగర్ యలమంచిలి మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంచా యితీల అభివృద్ధికి సమర్ధవంతంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# ఆద్యాంతం అలరించిన శ్రీ జగన్నాథునికి సంకీర్తనార్చన

విశాఖపట్నం ం నగరానికి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ, సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సారథ్యంలో మెయిన్‌రోడ్డు టర్నల్ చౌల్ట్రీ ప్రాంగణంలో శ్రీ జగన్నాథస్వామి వారి దశావతార మహోత్స వాల సందర్భంగా సాంస్కృతిక కళావేదికపై శ్రీ జగన్నాథునికి సంకీర్త నార్చన పేరిట ప్రత్యేక భక్తి సంగీత విభావరిని నిర్వహించినాము. ఈ భక్తిసంగీత విభావరికి ముఖ్యఅతిథిగా ఆలయ కార్య నిర్వహణాధికారి బండారు ప్రసాద్ హాజరై భక్తి సంగీతం ప్రాముఖ్యతను తెలిపారు. భక్తి సంకీర్తనలకు వ్యాఖ్యాతగా ఎం.వి. రాజశేఖర్ వ్యవహరించారు. తదుపరి ఆలయ కార్యనిర్వ హణాధికారి బండారు ప్రసాద్ మరియు ఆలయ అర్చకులు పి.జగన్నాథాచార్యులు కళాకారులను సాంప్రదాయ రీతిలో సత్కరించి ప్రశంసాపత్రాలనందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ, సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ప్రోగ్రామ్ కన్వీనర్ కె.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కళాకారులు** : కె.వీరాస్వామి, సిహెచ్.వి.సత్యనారాయణ, ఎం.ఎస్.మాధవ్, వి.ప్రభాకర్, యు.వి.రమణ, ఆర్.శివరామప్రసాద్, కొణతాల సురేష్, ఎం.రత్నకుమారి, బి.శ్రీదేవి, కె.రాధ, బి.సుబ్బ లక్ష్మి, పి.సత్యవతి, ఎన్.రాజేశ్వరి, కుమారి సత్యశ్రీ, చిరంజీవి సాత్విక్, చిరంజీవి అభినయ్‌లు వివిధ దేవతామూర్తుల భక్తిగీతా లను, అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా ఆలపించి భక్తజనుల మన్ననలను పొందారు.

# విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

## ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు




విశాఖపట్నం : విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని ఆంధ్ర విశ్వ విద్యా లయం ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఇతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ (ఈఎంసీ) ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో పేద ముస్లిం విద్యార్ధులకు శుక్రవారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈఎంసీ అంది స్తున్న ఉపకార వేతనాలు తీసు కున్న విద్యా ర్ధులు పెద్దల నమ్మ కాన్ని వమ్ము చేయకుండా ఉన్నత విద్య అభ్యసిం చాలని సూచిం చారు. పైడా కళాశాలల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం రాదని, తన కాళ్ల మీద తాను నిలబడే భరోసాను చదువు ఇస్తుందని చెప్పారు. ఈఎంసీ ఉపాధ్యక్షుడు ఐ.హెచ్.ఫరూఖీ మాట్లాడుతూ ఉపకార వేతనాలకు తమకు అందిన దరఖాస్తుల్లో చదువులో ప్రతిభను కనబరిచిన 89మందిని ఎంపిక చేసి ఉపకార వేతనం అందిస్తున్నామన్నారు. ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకూ విద్య అభ్యసిస్తున్న వీరికి ఒక్కొక్కరికి రూ.10వేలు ఉపకార వేతనంగా ఇస్తున్నామని చెప్పారు. ఈఎంసీ ఆధ్వర్యంలో మూడేళ్ల నుంచి క్రమం తప్పకుండా ఉపకార వేతనాలను పేద ముస్లిం విద్యా ర్ధులకు అందిస్తున్నామని చెప్పారు. భారతీయ ముస్లింలు ఆర్థికంగా వెనుకబడి ఉండడం వల్ల విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు మధ్యలో ఆగిపోకుండా విద్యను కొనసాగించాలన్న లక్ష్యంతో ఉపకార వేతనాలు ఇచ్చా విద్యార్థు లను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలహబీబ్ సలేహ్, కోశాధికారి జాఫర్ హుస్సేన్, హమీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించండి

విశాఖ సిటీః ఎంపీ లోకల్ ఏరియా డవలప్ మెంట్ స్కీం కింద నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి అన్నారు. గురువారం రాజ్యసభలో బడ్జెట్ పై ఆయన ప్రసంగిస్తూ తన నోడల్ జిల్లా అయిన విశాఖపట్నానికి రూ.12.5కోట్ల నిధుల మంజూరు ఇప్పటికీ పెండింగ్ లో ఉందని తెలిపారు. వివిధ ప్రాజెక్ట కోసం ప్రజల డిమాండ్ మేరకు ఏడాదికి రూ. 5కోట్ల నిధులను పెంచాల్సి ఉందన్నారు. బడ్జెట్ పై సాధారణ చర్చ సందర్భంగా టీఎస్సార్ మాట్లాడుతూ సెన్సెక్స్, స్టాక్ ఎక్సేంజ్ పాయింట్లు ప్రకంపనలకు లోనవుతున్నాయన్నారు. సెన్సెక్స్ పాయింట్లు పడిపోవడాన్ని ప్రస్తావించారు. డొమెస్టిక్ ట్రేడింగ్ సెంటిమెంట్లు కూడా ఆటుపోటులకు లోనవుతున్నాయన్నారు. ఈ నేపధ్యంలో విదేశాల నుండి పెట్టుబడులు వస్తాయని ఎలా భావిస్తున్నారని అన్నారు. ఆర్థికవృద్ధి జరిగినప్పుడే పెట్టుబడులు వస్తాయని,అప్పుడే కొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి ముందుకొస్తారని పేర్కొన్నారు. గత ఏడాదిగా గణాంకాలు చూస్తే సెన్సెక్స్ పరిస్థితి దారుణంగా ఉ ందన్నారు. గత పక్షం రోజుల్లో 30 పరిశ్రమలు వాటి షేర్ ను తీవ్రంగా నష్టపోయాయన్నారు. పారిశ్రామికవృద్ధి జరగకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎలా హామీ ఇస్తారని ప్రశ్నించారు. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా విస్మరించడం పట్ల టిఎస్సార్ విస్మయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా సతమతమవుతున్న ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కల్పించాల్సిందేనన్నారు. కొత్త రాజధాని నిర్మాణం కోసం తగిన ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. అయితే ఈ బడ్జెట్లో ఎటువంటి నిధులు కల్పించలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద అభివృద్ధి చేయాలన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలను,కోస్తాంధ్రలో మూడు జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ ను వర్తింప జేయాలన్నారు. డెఫిసిట్ ఫైనాన్సింగ్, నాన్-ప్లాన్ రెవిన్యూ ఖాళీని పూడ్చడానికి రూ.15,691కోట్లు ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. అయితే ఈ బడ్జెట్లో ఎటువంటి సహాయాన్ని ప్రకటించలేదన్నారు.గత 45ఏళ్లలో ప్రస్తుతం నెలకొన్న నిరుద్యోగ పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

ప్రతి ఐదేళ్ల కొకసారి నిర్వహించే పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ద్వారా ఈ విషయం తేటతెల్లమైందన్నారు. బ్యాంకులు కొత్త ప్రోజెక్టకు,కొత్త పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. వ్యాపారస్తుల పాలిట జీఎస్టి పెనుభారంగా మారిందని, సంబంధిత అధికారుల నుండి వీరికి వేధింపులు తప్పడం లేదన్నారు. ఈ విషయాలపై ఆర్థికమంత్రి దృష్టిసారించి తక్షణ చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని టి.సుబ్బరామిరెడ్డి కోరారు.

# సింహగిరిపై వైభవంగా ప్రారంభమైన స్వర్ణ తులసీదళ సేవ



సింహాచలం : సింహగిరిపై వెంచేసి యున్న ఆ సింహాద్రినాధునికి స్వర్ణ తులసీదళ సేవ భక్తజన సమూహం దళ దాతలు నడుమ శు క్రవారంనాడు వైభవంగా ప్రారంభమైనది. ప్రతీ ఏకాదశినాడు నిర్వహించనున్న ఈ స్వర్ణతులసీదళసేవను ఈఓకె. రామచంద్ర మోహన్ చేతులమీదుగా దాతలు మరియు దేవస్థానం వారు సమ కూర్చిన 108 దళాలను అప్పన్న వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఈ సేవను ఘణంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ధాతల కుటుంబ సమేతంగా పాల్గొనగా సేవచేసుకొనే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తరించారు. అనంతరం సేవలో పాల్గొన్న వారికి కండువా రైక మరియు స్వామివారి తీర్ధప్రసాదములు అర్చక ఆశీర్వచనములు పొందారు.

# చోడవరంలో మూడు ఇసుకలారీలు సీజ్

చోడవరం-చోడవరం -అనకాపల్లి ప్రధానరహదారిలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను శుక్రవారం ఉదయం పట్టుకున్నట్లు చోడవరం ఎస్.ఐ, ఎస్.ఎ.మునాఫ్ తెలిపారు. ఇసుక తరలింపుకు సంబంధించి వారి వద్ద ఎలాంటి దృవీకరణ పత్రాలు లేకపోవడంతో లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# చోడవరంలో నేడు జాతీయలోక్ అదాలత్

చోడవరం-చోడవరం పట్టణంలోని కోర్టుల సముదాయంలో నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ముందుగా కక్షీదారులతో అవగాహన సమావేశం నిర్వహించి అనంతరం లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్డీఐ లో స్వచ్ఛతా ఎగ్జిబిషన్

విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం వారి స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో శుక్రవారం నాడు ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలైన హెచ్పీసీఎల్, బీపీసీఎల్, బామర్ లారీల మానవ వనరుల నిర్దేశకులు పుష్ప కుమార్ జోషీ, పద్మాకర్, రత్న శేఖర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని జిల్లా లోని 60కి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్ధులు ప్రదర్శించిన స్వచ్ఛతా విజ్ఞాన అంశాలను తిలకించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వచ్ఛత పట్ల అవగాహనను పిల్లలలో పెంపొందిస్తే వారే భావితరాలకు మార్గదర్శకులవుతారని అన్నారు. ఇందుకు ఇతోధిక ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, పాఠశాలల ఉపాధ్యాయులకు, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా దేశాభ్యున్నతికి తోడ్పడే స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు అభినందనలు తెలియజేశారు. ఏస్డీఐ యువతకు సాంకేతిక జ్ఞానాభివృద్ధితో పాటు సమాజహిత క్రార్యకలాపాలలో భాగస్వాములు చేస్తున్నందుకు కొనియాడారు. ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అభిలషించారు.


**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**

**O.S.No.90/2017**

**బిట్వీన్ : శ్రీ కాళ్ళ రాము**

**ఎండ్ : శ్రీ కాళ్ళ వెంకట రమణ**

**To,**

**శ్రీ కాళ్ళ వెంకట రమణ**
**తండ్రి లేటు చిన అప్పలస్వామి,**
**హిందూ, వ్యాపారం, సా॥ కాళ్ళ వారి కల్లాలు**
**దాకమర్రి గ్రామం, భీమునిపట్నం మండలం**
**విశాఖపట్నం జిల్లా.**

ఇందలి ప్రతివాది అయిన మీ పైని వాది దాఖలు చేసిన దావాలో మీకు సమన్లు జారీ నిమిత్తం కోర్టు ద్వారా, మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా అనేక పర్యాయములు పంపించగా మీరు సదరు విషయం గుర్తెరిగి కూడా సదరు సమన్లు పుచ్చుకొనకుండా 'avoid' చేయుచున్నందున మీకు substituted service ద్వారా భారీ నిమిత్తం పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ తే **2-8-2019 దీని ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలెనని, లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయుదురనిన్ని మీకు ఈ ప్రకటన మూలంగా తెలియజేయడమైనది.

భీమునిపట్నం
తే : 08-07-2019 దీ.

**P.Sunder Singh**
**M.CH.Patrudu**
**K.Vasantha**
**Advocates for Plaintiff**
**Bheemunipatnam.**
**Cell No: 9440334392**


# బడ్జెట్‌లో ఆంధ్రాకు నిధులు కేటాయించాలని కోరుతూ పిఎంఓలో వినతి

## జంతర్ మంతర్ వద్ద మూడవ రోజుకు చేరిన సీతారాం దీక్ష



అనకాపల్లి : రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి విభజన హామీ లను అమలు చేయాలని చేస్తూ జై అనకాపల్లి సేన ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా శు క్రవారం నాటికి మూడవ రోజుకి చేరుకుంది. విభజన ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికి బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయంపై జైఅనకాపల్లిసేన అధ్యక్షులు కొణతాలసీతారామ్ ఆధ్వర్యంలో 25 మంది బృందం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు పాలు ఆందోళన చేపట్టి ఆంధ్రప్రదేశ్ వాని బలంగా వినిపించారు. అనంతం పీఎంఓలో వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ, నవ్యాంధ్ర ప్రదేశ్ చూడటానికి మేడిపండులా ఉన్నా పొట్టలో మాత్రం పాతికేళ్లకు సరిపడ అప్పులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ లోటు బడ్జెట్ లోకి వెళ్లేది కాదని అన్నారు. అనాదిగా ఏపికి కేంద్రం అన్యాయం చేస్తూనే వస్తుందని, కనీసం బీజెపి ప్రభుత్వంలో నైనా న్యాయం జరుగుతుందని అను కుంటే ఇక్కడా అన్యాయమే జరిగిందని అన్నారు. అందుకోసమే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తెలియజేస్తూ ఢిల్లీలోనే నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ ను కలిసే ప్రయత్నం చేయగా వచ్చేవారం అపాయింట్ ఇచ్చినట్టు సీతారామ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎలాంటి పోరాటానికైనా వెనుకాడేది లేదని, ముఖ్యంగా విభజన హామీలపై అధికార ప్రతిపక్షాలు తమ వాణి బలంగా వినిపించకపోయినా, జై అనకాపల్లి సేన తరపున ప్రజల తరపున ఉద్యమం చేస్తూనే ఉంటామని అన్నారు. కేంద్రం తక్షణమే స్పందించి విశాఖకు డివిజన్ తో కూడిన రైల్వే జోన్ ఇవ్వాలని, అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటులో ప్రతిష్టించాలని, రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టినట్టుగానే



అత్యధిక శాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని, తెలుగు భాషను అధికార భాషగా గుర్తించాలని, యువతకి విద్యా ఉపాది అకాశాలు కల్పిస్తూ, ఉద్యోగాల భర్తీ చేయాలని, పోలవరం ప్రాజెక్టుకి కేంద్రం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వినతపత్రంలో కోరినట్టు మీడియాకి వివరించారు. వచ్చేవారంలో కేంద్రం మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు, ప్రధానమంత్రిని కూడా కలిసి ఆంధ్రప్రదేశ్ కి న్యాయం చేయాలని కోరతామని చెప్పారు. కార్యక్రమంలో సేన బృంద సభ్యులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా జిటి.శ్రీనివాస్



నాతవరం: నాతవరం నూతన తహశీల్దార్‌గా జిటి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన లక్ష్మణప్రసాద్ విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీనివాస్ శ్రీకాకుళం జిల్లా నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అందరి సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## వాలంటీర్ల ఎంపిక పారదర్శకంగా నియమించాలి



మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో జరుగుతున్న గ్రామ వాలంటీర్ల ఎంపిక నియామకం పారదర్శకంగా చేయాలని శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపిడిఒ డి.అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ వాలంటీర్ల నియామకాలను అర్హులను గుర్తించి న్యాయబద్ధంగా ఎంపిక చేయాలని కోరారు. ఎటువంటి రాజకీయ ప్రస్తావన లేకుండా చూసుకోవాలన్నారు. నిజమైన అర్హులను మాత్రమే నియామకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, రుత్తల యర్రాపాత్రుడు, మాజీ వైస్ ఎంపిపి ఒబ్బలరెడ్డి వెంకటరమణ, భేతిరెడ్డి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

యలమంచిలి రూరల్: యలమంచిలి తహశీల్దార్‌గా వై.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతగిరి నుంచి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

## రోలుగుంట తహశీల్దార్‌గా శెట్టి లింగయ్య బాధ్యతల స్వీకరణ



రోలుగుంట: రోలుగుంట మండల నూతన తహశీల్దార్‌గా శెట్టి లింగయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. రైతులు నిర్భయంగా తన వద్దకు వచ్చి ఏ సమస్య అయినా చెప్పినట్లు అయితే వెంటనే పరిష్కరిస్తానన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతులు, ఇతరులు ఎవరైనా సమస్యలపై తనను నేరుగా కలవచ్చునని ఆమె అభయమిచ్చారు.

## కేజిహెచ్ వద్ద పెద్దిపాలెంకు చెందిన ఆటో అపహరణ



మాకవరపాలెం: విశాఖపట్నం కేజిహెచ్ వద్ద మాకవరపాలెం మండలం పెద్దిపాలెంకు చెందిన ఆటో అపహరణకు గురైంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన కైసర్ల గంగాధర్‌కు చెందిన ఏపి31 టిబి 332 నెంబరు గల ఆటో శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తిని విశాఖపట్నం కేజిహెచ్‌కు తీసుకువెళ్లారు. అయితే కేజిహెచ్ డౌన్ వద్ద ఆటో పార్కు చేసి కేజిహెచ్‌లోకి వెళ్లారు. మళ్లీ బయటకు చూడగా ఆటో కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు దీన్ని అపహరించుకుపోయారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో విశాఖ టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు గంగాధర్ ఫిర్యాదు చేశారు.

## నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే దిశగా
# సిలబస్ రూపకల్పన జరగాలి
### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్సిటీ: నైపుణ్యం, శిక్షణ కలిగిన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దాలని, ఈ దిశగా విశ్వవిద్యాలయం సిలబస్ రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి సమావేశ మందిరంలో నిర్వహించిన బిఓఎస్‌ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు సంవత్సరాలకు సిలబస్‌లో మార్పులు జరుగుతున్నాయన్నారు. ఆధునీకరించి, నూతన సిలబస్‌లను అమలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. సిలబస్ మార్పుచేసే సమయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పరిగణలోనికి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అకడమిక్ క్యాలెండర్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

పరిశోధన పూర్తిచేసి, వర్సిటీకి అందించిన ఆరు నెలల కాలంలోగా దానిని మూల్యాంకనం చేసి అవార్డ్ చేసే దిశగా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. విద్యార్థులకు 75 శాతం హాజరు ఉండే విధంగా విభాగాధిపతులు చూడాలన్నారు. 66 శాతం కంటే తక్కువ హాజరు కలిగిన వారికి హాస్టల్ వసతిని కల్పించడం జరగదని స్పష్టం చేశారు.

వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ కోర్సుల రూపకల్పన ఎంతో ప్రధానమైన అంశమన్నారు. మల్టిడిసిప్లేనరీ యూనివర్సిటీగా నిలుస్తున్న ఏయూ ఎటువంటి విద్యను అందించాలనే విషయంపై ఎంతో స్పష్టత ఉందన్నారు. సమాజానికి ఉపయుక్తంగా యువతను మలిచే దిశగా కోర్సులు ఉండాలన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి.భైరాగి రెడ్డి మాట్లాడుతూ ప్రతీ కోర్సులో పర్యావరణ విద్యను భాగంగా చేయాలని సూచించారు. యూజీసీ ఇప్పటికే దీనిని ప్రతిపాదించిందని, వర్సిటీలో అమలు జరపాలని సూచించారు. అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ పరిశోధన ఫలితాలు సత్వరం అందించడంలో విభాగ ఆచార్యులు మరింత సహకారం అందించాలన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్ఠాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి బెంగుళూరుకు చెందిన తోటకూర.గంగవేణి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఈవో ఎంవి.సురేష్ బాబు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం వైశాఖ ఏకాదశి నాడు తోటకూర.విష్ణుమూర్తి,మంగయమ్మ పేరుల మీద అన్నదానం జరిపించవలెనని కోరారు.ఈ కార్యక్రమంలో పొల్నాటి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## రూ.1.50కోట్ల విలువ గల గంజాయి పట్టివేత



నర్సీపట్నం: బంగాళదుంపల మాటున రూ.1.50కోట్ల విలువ గల గంజాయిని అంతర్‌రాష్ట్ర ముఠా నర్సీపట్నం మీదగా తరలిస్తున్న తరుణంలో శుక్రవారం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, స్థానిక ఎక్సైజ్ సిబ్బంది నిఘా వేసి పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రెండు వ్యాన్‌లను అదుపులోకి తీసుకొని అందులో రహస్యంగా ఏర్పాటు చేసిన అరల్లో ఈ గంజాయి పెట్టగా పైన బంగాళ దుంపల బస్తాలు పెట్టారు. 1250 కేజీల గంజాయిని హర్యానా రాష్ట్రం తరలించి విక్రయిస్తున్నట్లు నిందితులు చెప్పారన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మధుర జిల్లా వాసులైన ముఖేష్, ప్రకాష్, హర్యానా రాష్ట్రానికి చెందిన నేత్ర పాల్, హరిహోడలు గ్రామానికి చెందిన వారుగా గుర్తించామన్నారు. అయితే ఈ అక్రమ తరలింపు వెనుక ప్రధాన సూత్రధారులు పై ఆరా తీస్తున్నామని తెలిపారు. రెండు టాటా ఐసర్ వ్యాన్లలో 1250 కేజీల గంజాయిని డ్రైవర్లతో పాటు అసిస్టెంట్లు 2 వ్యాన్లలో నలుగురు ముద్దాయిలు తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి నుండి నాలుగు సెల్‌ఫోను, 4800 నగదును స్వాధీనం చేసుకున్నామని, అలాగే దారకొండ ప్రాంతంలో ఈ గంజాయిని విక్రయించిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల ప్రధాన సూత్రధారులు పై దృష్టి సారించి నున్నామని ఎక్సైజ్ టాస్క్‌పోర్సు అధికారులు తెలిపారు.

## అన్నవరంలో 40 కేజీల గంజాయి పట్టివేత



అన్నవరం ....తూ.గో.జిల్లా అన్నవరంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు అన్నవరం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ఏ. సన్యాసిరావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సై మురళీమోహన్ మరియు సిబ్బంది మాటువేసి జాతీయరహదారి అనుకొని ఉన్నా మండపం సెంటర్ వద్ద ఏజెన్సీ ప్రాంతం నుండి ఏపీ 31టి డబ్ల్యూ 9730 ఆటో సీట్ కవర్లో గంజాయి ఉంచి ఆటోలో ప్రయాణికుల మాదిరి అక్రమమార్గంలో తరలిస్తున్న సుమారు 30ప్యాకెట్స్,40 కేజీల గంజాయిని గుర్తించి, డ్రైవర్ తో సహ ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వీరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ సన్యాసిరావు గంజాయి పాకెట్ లతో సహ నిందితులను చూపుతూ వీరంతా చింతపల్లి మండలం కోటగున్నాలి గ్రామానికి చెందినవారుగా తెలిపారు.

వీరంతా ఏజెన్సీ గ్రామంలో చింతపల్లి నుండి గంజాయిని అన్నవరం మీదుగా అన్నవరం రైల్వే స్టేషనకి తరలిస్తుండగా వీరిని దారి మధ్యలో అదుపులోకి తీసుకొని తహసీల్దార్ మరియు వీఆర్వో సమక్షంలో కేసు నమోదు చేశామని తెలిపారు.ఈ గంజాయిని తరలిస్తున్న వారిలో పంగి.బంగారాజు అనే వ్యక్తి ఈ గంజాయిని రైల్వేస్టేషన్ లో వేరొక వ్యక్తికి అమ్మడానికి,ఆటోలో మిగిలిన వారంతా ప్రయాణికులుగా వ్యవహరిస్తున్నారు అని సిఐ సన్యాసిరావు తెలిపారు.

అయితే వీటి విలువ సుమారుగా 80వేల రూపాయలు ఉంటుందని ఆయన అన్నారు.ఈ తనిఖీలో ప్రత్తిపాడు సిఐ సన్యాసిరావు,మరియు అన్నవరం ఎస్సై మురళీమోహన్,మరియు ఏఎస్సై లు సత్యనారాయణ,నూకరాజు,మరియు పోలీసు సిబ్బంది పాల్గున్నారు.

## ఘనంగా వనదుర్గమ్మ వారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు కొంపెల్ల.మూర్తి,కుచిబోట్ల.ప్రసాద్,మరియు వేదపండితులు,అర్చకులు

నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎంవి.సురేష్ బాబు,చైర్మెన్ ఐవి.రోహిత్,ఏసి ఈరంకి.జగన్నాధరావు,మాజీ పాలక మండలి సభ్యులు కొత్త.కొండబాబు,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# ప్రాణం తీసిన అనుమానం



మధురవాడ, అనుమానం ఆ ఇంట విషాదం నింపింది, భర్తే కాలయముడయ్యాడు అనుమానంతో ఇంటి ఇల్లాలినే కడతేర్చాడు, మధురవాడలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి శక్తి నగర్ ప్రాంతానికి చెందిన సింహాచలం, భార్య పద్మ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు, సింహాచలం ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ సాయంత్రం పూట మారికవలస రోడ్ లో నూడుల్స్ దుకాణం నడుపుతున్నాడు ఈ మధ్యకాలంలో భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి, భార్యపై అనుమానం పెంచుకున్న సింహాచలం గురువారం రాత్రి పది గంటల సమయంలో భార్య మెడపై కాలుతో తొక్కి అతి కిరాతకంగా హత్య చేశారు అనంతరం నిందితుడు సింహాచలం పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు, సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## యానాంలో స్వచ్ఛభారత్



యానాం : యానాం లో స్వచ్ఛభారత్ పక్వాడ కార్యక్రమం ప్రారంభం :యానాం :యానాంలో ఓఎన్జిసి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక రాజీవ్ గాంధీ బీచ్ లోని ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశుద్ధ్యం మెరుగు పరుచుటకు ఈ స్వచ్ఛభారత్ పక్వాడా కార్యక్రమాన్ని ఓఎన్జిసి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొని ప్రాంతాలను శుభ్రం చేస్తారని వారితో పాటు వివిధ పాఠశాలల ,కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు పరిపాలన అధికారి బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ ,విద్యాశాఖ అధికారి సాయినాథ్ ,మునిసిపల్ సిబ్బంది జాతిని విద్యార్థులు పాల్గొన్నారు .

## అన్నవరం పోలీసు స్టేషన్ లో సిఐ,ఎస్సై ఆద్వర్యంలో వనం - మనం



అన్నవరం......తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం పోలీసుస్టేషన్ లో సిఐ.సన్యాసిరావు మరియు ఎస్సై మురళీమోహన్ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం పోలీసుస్టేషన్ పరిసర ప్రాతంలో వివిధ రకాల మొక్కలను నాటారు. మొక్కలను పెంచడం వల్ల పర్యావరణశీ పెరుగుతుందని మరియు వాతావరణం కలుషితం కాదని సిఐ సన్యాసి రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐ సన్యాసిరావు,మరియు ఎస్సై మురళీమోహన్,పోలీసుస్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ ,ప్రభుత్వం నిర్మించిన ఇల్లులను అర్హులైన పేదవారికి కేటాయించాలి
### సిపిఎం మండల కార్యదర్శి రొంగలి రాము



అచ్యుతాపురం : పూడిమడకలో ఇన్ఫోసిస్ , ప్రభుత్వం నిర్మించిన ఇల్లులను సముద్రపు ఒడ్డున ఉన్న వారికి , అర్హులైన పేదవారికి కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు .శుక్రవారం ఆయన సముద్రపు ఒడ్డున ఉన్న మత్స్యకారులతో కలిసి తహశీల్దార్ టి నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు .పూడిమడక గ్రామంలో హుదూద్ తుఫాన్ తరువాత సముద్రపు ఒడ్డున ఉన్న మత్స్యకారులకు ఇన్ఫోసిస్ ,ప్రభుత్వం 600 ఇల్లులను నిర్మించారు .అయితే ఈ ఇల్లులను అర్హులైన లబ్దిదారులకు కాకుండా అనర్హులకు కేటాయించారన్నారు .ఇల్లులు కేటాయింపులో జరిగిన అవకతవకల పై విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు .వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు ,చేపల తాతయ్య , మత్స్యకారులు ఉన్నా రు .

# రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం



భీమునిపట్నం: భీమిలీ వుడా మైదానంలో శుక్రవారం రాష్ట్రస్థాయి సుబ్రతో ముఖర్జీ ఫుట్ బాల్ పోటీ అండర్ 14 బాలురు, అండర్ 17 బాల బాలికలకు ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలో 13 జిల్లాలకు చెందిన 39 జట్లు పాల్గొన్నాయి. భీమిలి సెయింటాన్స్ స్కూల్ కావాత్ తో అన్ని జట్టులు మార్చ్ ఫాస్ట్ చేశాయి. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ని వెలిగించి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర రావు, ఆర్డీవో తేజ్ భరత్, మంత్రి ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ లు బెలూన్ లను ఎగురవేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమయిన ఈ పోటీలు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొనే బాల బాలికలు క్రీడాస్ఫూర్తితో ఆడాలని అన్నారు. గెలుపు ఓటములతో సంభందం లేకుండా పోటీలో పాల్గొనాలని ఇటువంటి పోటీలు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అందులో భాగంగానే మంత్రి ముత్తంశెట్టి శ్రద్ధ తీసుకొని తొలిసారిగా రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలు నిర్వహించేవిధంగా చూడటం హర్షణీయం అని అన్నారు. ఇందులో గెలుపొందిన జట్లు ఆగస్టు లో ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాయని వారు అక్కడ చక్కని ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఇందులో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న మంత్రి ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ మాట్లాడుతూఈ పోటీలు ఇక్కడ నిర్వహించడం ఎంతో గర్వకారణమని దీనివల్ల ఈ ప్రాంతంలో విద్యార్థులు మరియు యువతకు ఇది స్ఫూర్తిదాయకమన్నారు. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటువంటి మరిన్ని పోటీలు నిర్వహిస్తూ అందర్నీ ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జాయింట్ కలెక్టరు వెంకటేశ్వరరావు . ఈ కార్యక్రమంలో సుబ్రతో ముఖర్జీ ఫుట్ బాల్ టోర్నమెంట్ అడ్వైజర్ శ్రీనివాసరావు ,సెట్విస్ సీఈఓ గీతాంజలి , స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ జాన్ గ్లారియట్ , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లలిత్ కుమార్ ,పి ఇ టి ల అసోసియేషన్ మెంబెర్ సోమరాజు, అధికారులు వైసీపీ నాయకులు పెదబాబు, ఎస్.కరుణాకర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ లు అక్రమాని రామునాయుడు మైలపల్లి.లక్ష్మణరావు,జగ్గుపల్లి ప్రసాద్, వాసుపల్లి కొండబాబు,అల్లిపిల్లి నరసింగరావు, గుండాసు మధునాయుడు, డింగి హరికిరణ్ రెడ్డి , అక్రమాని మంగరాజు, జీరు సుజాత రెడ్డి, ప్రమీల పాల్గొన్నారు.

# భీమిలి సివిల్ సప్లయ్ డిటిగా రాజేష్



భీమునిపట్నం: మండల భీమిలి సివిల్ సప్లయ్ డి .టి. గా జి రాజేష్ పదవి బాద్యతలు శనివారం స్వేకరించారు.ఆయన అనకాపల్లి సివిల్ సప్లయ్ డి టి గా పనిచేసి ఇక్కడ కు బదిలి పై వచ్చారు.ఇక్కడ విదులు నిర్వహించిన జయ అనకాపల్లి సివిల్ సప్లయ్ డి .టి. గా బదిలీ పై వెళ్ళారు. అయన మాట్లాడుతూ రేషన్ షాప్ దుకాణల ద్వారా లబ్దిదారులకు సరుకులు సక్రమంగా అందేలా చర్యలు చేపడతానని ఆయన అన్నారు.అలాగే రూరల్ ఆర్ ఐ గా విదులు నిర్వహించిన వెంకటేష్ బదిలీపై విశాఖపట్నం కలెక్టర్ ఆఫీసు కి బదిలి పై వెళ్ళారు. కలెక్టర్ ఆఫీసులో సినియర్ అసిటేంట్ విదులు నిర్వహించిన పి సౌజన్య భీమిలి రూరల్ ఆర్ ఐ గా శనివారం బాద్యతలు చేపట్టారు.

# స్పీకర్ తమ్మినేని సీతారాం బహిరంగ క్షమాపణ చెప్పాలి

## మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు



భీమునిపట్నం: శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనకున్న వివక్షతను కోల్పోయి మత్స్యకారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపట్ల తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు, మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు తీవ్రంగా ఖండించిరి. అసెంబ్లీలో శాసన సభ్యుల మధ్య చర్చ జరుగుతున్న సందర్భంలో చేపలు మార్కెట్ లా ఉందని తీవ్రమైన వ్యాఖ్యలు చేసి మత్స్యకారుల మనోభావాలు దెబ్బతీసారని, ఒక ఉన్నతమైన గౌరవ ప్రధమైన పదవిలో ఉండి కులాలకు, మతాలకు వ్యతిరేఖంగా ప్రజల మనోభావాలు కాపాడవలసిన అసెంబ్లీ స్పీకర్ ఈ విధంగా ఒక కులానికి సంబందించిన వ్యవస్థతో పోల్చి కించపరిచే విధంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. మత్స్యకారులను ఇంత దారుణంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం మరియు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను శాసించిన వ్యవస్థలో మత్స్యకారుల శాఖ ఒకటని, రాష్ట్రం మొత్తం మీద సుమారుగా 500 పైగా మత్స్యకారుల గ్రామాలు ఉన్నాయని, వీరందరూ చేపలవేటనే కులవృత్తిగా చేసుకొని జీవిస్తున్నారని, సముద్రం మీద మరియు చెరువుల మీద ఆధారపడి ఎంతో ఉన్నతంగా జీవిస్తున్న మత్స్యకారుల యొక్క మనోభావాలు దెబ్బతీసారని వెంటనే స్పీకర్ తమ్మినేని సీతారాం తను చేసిన అనుచిత వ్యాఖ్యలను అసెంబ్లీ సాక్షిగా ఉపసహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

# శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఘనంగా లక్ష తులసి పూజ



భీమునిపట్నం: స్థానిక శ్రీ శ్రీ శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం లో తొలి ఏకాదశి సందర్భ ంగా లక్ష తులసిపూజా కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ట్రస్టీలు కలిగొట్ల బాబ్జీ, కలిగొట్ల శ్రీరామ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 12మంది రిత్వికులు పురాణం శేషాచార్యుల ఆధ్వర్యంలో లక్ష పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేకువజామునుండే భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాతాజీ,మూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి క్రిష్ణా కాలనీ కొండ పై వెలిసిన శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి తులసిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని మంత్రి ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, వైసిపి నాయుకులు పెదబాబు, మైలపల్లి షణ్ముఖరావులు స్వామివారిని దర్శించుకున్నారు.వారికీ ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్ధ ప్రసాదాలు అందజేసారు. భక్తులు అదిక సంఖ్య లో పాల్గొన్నారు.

### డిప్లొమో ఇన్ అగ్రికల్చర్ మరియు సీడ్ టెక్నాలజీ చదివిన వారు బికాం, బిఏ, బిబిఎంలో చేరుటకు అర్హులు

భీమునిపట్నం: ఆంధ్రా యూనివర్సిటి విశాఖపట్నం వైస్ చాన్సలర్ ఉత్తర్యుల మేరకు రెండు సంవత్సరాలు డిప్లొమో ఇన్ అగ్రికల్చర్ మరియు సీడ్ టెక్నాలజీ చదివిన వారు బికాం, బిఏ, బి బిఎం డిగ్రీ చదువుటకు అర్హులని తెలియజేశారు,పైన ఉదహరించిన విద్యార్థులు ఈ నెల పదిహేను వతేది సోమవారం తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో నేరుగా చేరవచ్చని ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ కళాశాల ప్రిన్సిపల్ టి గ్లోరీ దయాకుమారి తెలిపారు.

### ఆద్యాంతం అలరించిన శ్రీ జగన్నాథునికి సంకీర్తనార్చన

విశాఖపట్నం: నగరానికి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ, సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సారథ్యంలో మెయిన్‌రోడ్డు టర్నల్ చౌల్ట్రీ ప్రాంగణంలో శ్రీ జగన్నాథస్వామి వారి దశావతార మహోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కళావేదికపై శ్రీ జగన్నాథునికి సంకీర్తనార్చన పేరిట ప్రత్యేక భక్తి సంగీత విభావరిని నిర్వహించినాము. ఈ భక్తిసంగీత విభావరికి ముఖ్యఅతిథిగా ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ హాజరై భక్తి సంగీతం ప్రాముఖ్యతను తెలిపారు. భక్తి సంకీర్తనలకు వ్యాఖ్యాతగా ఎం.వి.రాజశేఖర్ వ్యవహరించారు.

# జ్యూట్ మిల్ కార్మికుల ఆమోదం లేని అగ్రిమెంట్ చెల్లదు




భీమునిపట్నం: పదిసంవత్సరాల అక్రమ లాకౌట్ విదించి కార్మికుల కడుపులు కాల్చిన యాజమాన్యంను శిక్షించమని అడుగ కుండా కనీసం కోర్ట్ లు ఇచ్చిన తీర్పును గాని చట్టాలను పాటించ కుండా అమరావతి లో నాలుగు యూనియన్ ల ప్రభుత్వం ,యాజమాన్యం కలిసి చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు ద్రోహం చేసి అగ్రిమెంట్ చేస్తుది చెల్లదని ఎందుకంటే సెటిల్మెంట్ కార్మికుల ఇష్టం మీద జరగాలి బహిరంగ సభ జరిపి కార్మికుల ఆమోదం తీసుకోవాలని ఇలా అగ్రిమెంట్ ఆమోదం తీసుకోవడం కార్మికులను ద్రోహం చేయడమే అని ప్రతీ కార్మికునికి పేమెంట్ అఫ్ వేజేస్ చట్టం అమలు చెయాలని సి ఐ టి యు డిమాండ్ చేస్తూ నష్టపరిహారం చెల్లించాలని మిల్లును తిప్పాలని ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం చిట్టివలస సి ఐ టి యు కార్యాలయం నుండి తగరపువలస అంబేద్కర్ సెంటర్ వరకూ ర్యాలీ నిరసన జరిగింది.ఈ నిరసన ప్రదర్శన ను ఉద్దేశించి సి ఐ టి యు డివిజన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కార్మికుల ఆమోదం లేకుండా ఎవరు ఎన్ని అగ్రిమెంట్ లు చేసుకున్నా చెల్లదన్నారు. సిఐటియు ఎప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆలోచించాలని కార్మికుల పక్షాన నిలబడాలని చట్ట ప్రకారం పేమెంట్ అఫ్ వేజేస్ క్రింద నష్ట ప్రకారం చెల్లించాలని సి ఐ టి యు జ్యూట్ కార్మికుల తరుపున కోరుతున్నా అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగోతి అప్పలరాజు, రవ్వ.నరసింగరావు, సాడి సూరిబాబు,ఎ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహమిస్తేనే రాణింపు



విశాఖపట్నం: ప్రతిభావంతులకు తగిన ప్రోత్సాహం ఇచ్చినప్పుడు వారిలో దాగివున్న ఉత్సాహంతో మరింత రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ఉత్తరాంధ్ర పట్నాయిక్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వరంలో పౌరగ్రంధాలయంలో 10 వ తరగతి ఫలితాల్లో మేటి రిజల్ట్స సాధించిన 15 మంది విశాఖ విద్యార్థులను కమిటీ సభ్యులు నగదు ప్రశంస పత్రాలతో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా సేవ కార్యక్రమాలలో భాగస్వాములైన సంస్థ గౌరవాధ్య క్షులు సదాశివుని రమా శంకర్ పట్నాయక్, అధ్యక్షులు తట్టికోట బాలాజీ పట్నాయక్ లను కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సామాజిక వేత్త సన్ మూర్తి మాట్లాడుతూ విద్యతో పాటు సామజిక పరివర్తన అవసరమని పేర్కొన్నారు. సమాజంలో నిత్యం జరుగుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని యువ తరం మంచి బాటలో పయనించాలని పిలుపు నిచ్చారు. పిల్లల మానసిక శైలి, ప్రవర్తన, తీరుతెన్నులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సంస్థ అధ్యక్షులు బాలాజీ పట్నాయక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు తానెప్పుడూ ముందుంటానని, పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికీ గతంలో కంప్యూటర్లు బహూకరిచినట్టు చెప్పారు.

గౌరవాధ్యక్షులు ఎస్ రమా శంకర్ పట్నాయక్ మాట్లాడుతూ పదిమందికి స్ఫూర్తి నిచ్చే విధంగా బహుమతులు స్వీకరించిన విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్నాయిక్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మానాపురం తిలక్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ తరహా కార్యక్రమాన్ని చేపడతామని, దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యక్షులు యోగా భాస్కర్ రావు పట్నాయక్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా జోషిత సాంస్కృతిక ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



అచ్యుతాపురం :భగవాన్ శ్రీ సత్య సేవా సమితి(హరిపాలెం- అందాలపల్లి సమితి జోన్ 6 ) వారు సాయి విద్యాజ్యోతి కార్యక్రమంలో భాగంగా కొండకర్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణి చేశారు .ఈ కార్యరామంలో సాయి విద్యాజ్యోతి జిల్లా కన్వీనరు జానకిరామరాజు ,పాఠశాల ప్రధానోపాధ్యాయలు , జోన్ 6 ఇంచార్జ్ రామారావు , ప్రకాష్ ,కుమార్ ,పెదరాజు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

### తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. బీసీ గురుకులాల్లో 1698 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. ఇందులో టీజీటీ పోస్టులు 1071, పీఈటీ 119 ఉన్నాయి. వీటితో పాటు 36 ప్రిన్సిపల్ సహా ఇతర పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురుకుల విద్యా సంస్థల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

# నారా భువనేశ్వరి చేతులు మీదుగా హెరిటేజ్ పాడిరైతుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీ పాడిరైతుల పిల్లలు 90 శాతం పైన మార్కుల వచ్చిన వారికి హెరిటేజ్ డెయిరీ ఎం డి నారా భువనేశ్వరి స్కాలర్ షిప్ లు పంపిణి చేశారని అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు .శుక్రవారం విజయనగరం జిల్లా ఎస్ కోట హెరిటేజ్ డెయిరీ వద్ద జిల్లాకు చెందిన 300 మంది పాడిరైతుల పిల్లలుకు ఒకొక్కరికి 2000 రూ .చొప్పున 6 లక్షలు రూ .పంపిణి చేశారని తెలిపారు . అలాగె మండలంలో కాజీపాలెం గ్రామానికి చెందిన పాడిరైతు బి గోవిందు మ ృతి చెందాడు .మ ృతి ని భార్యకు 2 లక్షలు ఆమె అందజేశారన్నారు .ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ వి దివాకరరావు ,ట్రస్ట్ హెడ్ శ్రీనివాసరావు ,రీజనల్ మేనేజర్ నాగఅప్పారావు ,నాగప్రభు ,ఆర్ వి నాయుడు ,నరసింగమూర్తి ,శ్రీనివాసరావు తదితరులు ఉన్నా రు .

# వైభవంగా తొలిఏకాదశి పూజలు

గాజువాక: పారిశ్రామికప్రాంతంలోని పలు దేవాలయాలలో తొలి ఏకాదశి పర్వదినం సంధర్భంగా ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. గాజువాక, మల్కాపురం, శ్రీహరిపురం, పెదగంట్యాడ, అగనంపూడి, స్టీల్‌ప్లాంట్, అక్కిరెడ్డిపాలెం, కూర్మన్నపాలెం, తదితర ప్రాంతాలలో కొలువైన వెంకటేశ్వం స్వామి, జగన్నాధస్వామి, సత్తెమ్మతల్లి ఆలయాలలో అర్చకుల సమక్షంలో శుక్రవారం నిర్వహించిన పూజకార్యక్రమంలో తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. దైవ చింతనతో ప్రతి ఒక్కరూ మెలగాలని, తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని భక్తులు తెలిపారు.

## స్పందన వినతులకు ప్రాధాన్యతనివ్వండి

శ్రీకాకుళం: స్పందన వినతులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె. నివాస్ పేర్కొన్నారు. స్పందన కార్యక్రమ నిర్వహణపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల కంప్యూటర్ ఆపరేటర్లకు శుక్రవారం నిర్వహించిన నిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పదంన కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని చెప్పారు. వ్యక్తిగత అర్జీలను పక్కాగా తీసుకొని రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నిరోజుల్లో పరిష్కారం జురుగుతుందో రాత తపూర్వకంగా అర్జీదారునికి తెలియజేయాలన్నారు. స్పదంన డేటా ఎంట్రీలో ఎటువంటి తప్పిదాలు జరగరాదని చెప్పారు. మీసేవకు సంబంధించిన ధరఖాస్తులు స్పందనకు వస్తున్నాయి. డేటా ఎంట్రీ ఆపరేటర్లు పిరిశీలించి అది మీసేవకు సంబంధించినది ఐతే అర్జీదారునికి మీసేవకు వెళ్లమని చేప్పాలన్నారు. ప్రజల సమస్యలను మాత్రమే స్పందనలో స్వీకరించాలని చెప్పారు. భూమి సమస్యలు, సామాజిక సమస్యలు, సివిల్ సప్లై సమస్యలు, రేషన్, పింఛను, గృహ సంబంధ సమస్యలు విభజనచేసి ప్రత్యేక గుర్తింపు ఐడి సంఖ్య ఇవ్వాలని చెప్పారు. తద్వారా దరఖాస్తు ఏ అంశానికి సంబంధించినదో సులభంగా తెలుస్తుందని అన్నారు. ఆపరేటర్లు దరఖాస్తు ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

# సింహాద్రినాథున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు



సింహాచలం :శ్రీ వరాహాలక్ష్మీనారసింహస్వామి వారిని టీడీపీ మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు శుక్రవారం నాడు స్వామివారిని దర్శించుకున్నారు . సింహగిరికి చేరుకున్న ఆయనకి అధికారులు సాదరస్వాగతం పలుకగా తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారులు స్వామివారి చిత్రపటం అందజేసి తీర్థప్రసాదలు అందజేశారు.

# జట్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు

## - కలెక్టర్ వినయ్ చంద్



విశాఖ సిటీ : జట్టీ సమస్యలు పరిష్కానికి చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ వి. వినియ్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం హార్బర్ లోని జట్టీని జివియంసి కమీషనర్ డా. జి. సృజనతో ఆయన సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. కాలువలు, జట్టీలో ఉన్న రోడ్లను ఆయన పరిశీలించారు. సునామి, హుద్ హుద్ లకు జట్టీలో ఉన్న ట్రాలర్లు మునిగిపోయాయని, వాటిలో కొన్నింటిని తీయడం జరిగిందని, మిగిలిన వాటిని పోర్టు వారే తీయాలని మత్స్యకార సంఘం నాయకులు డి. గంగరాజు, తదితరులు కలెక్టర్ కు తెలిపారు. జట్టీలో అప్పట్లో 150 బోట్లు ఉండేవని, ప్రస్తుతం 700 వరకు బోట్లు ఉన్నాయని అందువలన జట్టీ సరిపోవడం లేదని కలెక్టర్ కు మత్స్యకారులు వివరించారు. సీ ఎక్స్ పోర్టు ప్రొక్యూర్ మెంట్ షెడ్ పై ఉన్న రేకులు, తదితరమైనవి కూలిపోయిన స్థితిలో ఉన్నాయని, వాటిని తొలగించి కొత్తవి వేయించాలని కలెక్టర్ కు విన్నవించారు. సమస్యలపై పోర్టు వారితో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఈ పర్యటనలో జీవియసి కమీషనర్ డా. జి. సృజన, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు కోటీశ్వరరావు, సహాయ సంచాలకులు లక్ష్మణరావు, జోనల్ కమీషనర్ చిట్టిబాబు, ఎం.పి.ఇ.డి.ఎ. ఉప సంచాలకులు షాజీ, జివియంసి ముఖ్య వైద్యాధికారి, మత్స్యకార సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

శేషపాన్పు అవతారంలో

# దర్శనమిచ్చిన జగన్నాధ స్వామి



విశాఖ సిటీః శ్రీ జగన్నాధ స్వామి వారి రథోత్సవాలలో భాగముగా శుక్రవారం శ్రీ స్వామి వారు శేషపాన్పు అవతారములో భక్తలకు దర్శనమిచ్చారు.

తెల్లవారుజామున శ్రీ స్వామి వారిని నాదస్వర వాయిద్యాలతో మేలుకొలిపి ప్రత్యేక పూజా వారి ప్రార్ధనా గాన సంఘం వారిచే ప్రార్ధనా తరంగిణి ,లలిత సహస్ర నామ పారాయణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భముగా బురుజుపేట లో వేంచేసి యున్న కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి మూర్తి మరియు సీతమ్మధార షిర్డీ సాయి బాబా దేవాలయం నుండి కార్యనిర్వహణాధికారి ఎ.జగన్నాధరావు శ్రీ స్వామి వార్లకు పట్టు వస్త్రాలను కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ద్వారా అందచేసారు.

మద్యాహ్నం శివాజిరావు రాజేశ్వరి జగన్నాధ చిన్న వెంకట రెడ్డి, గంగవేణి A.V.R.మూర్తి, గౌరీ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయత్రం శ్రీహరి సంకీర్తన సేవాసంస్థ అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆద్వర్యములో అన్నమాచార్య సంకీర్తనా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ ఉత్సవములో వివిధ దేవాలయాల ఈ.ఓ లు ఎ.జగన్నాధరావు , ఉత్సవ ప్రత్యేక అధికారి B.R.V.V.S. ప్రసాద్ పట్నాయక్ పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నిస్వార్ధుడు పైలా



పరవాడ: పరవాడ మండలములో పార్టిఉనికికి విశేషంగా కృషిచేసినా సాదరణ కార్యకర్తగా అందరితో మెలిగే రాజకుయ నాయకుల్లో పైలశ్రీనువాసురావు ముందు ంటారు అనడములో ఎటువంటి సందేహములేదు. పరవాడ మాజీఎమ్మెల్యే పైలఅప్పల నాయుడు (నాయుడు బాబు) కుమారుడు పైలశ్రీను వాసురావు రాజకీయాల్లో దూసుకు పోతున్నారు. రాజకీయ రంగంలో నిస్వార్ధడుగా,పార్టిగెలుపే లక్ష్యంగా, పార్టినేతలుకుమాలాదారంగా, పార్టిసిద్ధం తాలుకు అనుగుణంగా పనిచేయుట ములో పైలాకుసాటి మరోక్కరు లేరు.పార్టిఅయన పనితీరును గుర్తించి వైసిపిసెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియ మించింది.ఇటీవలే ఎన్నికల్లో వైసిపి పార్టినుండిపోటీ చేసిన అన్నంరెడ్డి అదీప్ రాజు ను గెలుపుకుఎంతోకృషిచేసారు. మండలములో గల నాయకులును, కార్యకర్త లును ఒకేతాటిపై నడిపించి పార్టిక్యాడర్ ను కాపాడుకుంటూ వచ్చారు.

అందరినీసమన్వయం పరచంలో ముందుండి నడిపించారు.రాజకీయాల్లో ఎప్పుడు నెమ్మదిగా ఉండే పైలా సేవలును మెచ్చేవారు క్షేత్రస్దాయిలో అదికమే అనేదినానుడి.

# 2021 జూన్ నాటికి పోలవరం

**మిగతా ప్రాజెక్టులూ సత్వరం పూర్తి .. బడ్జెట్‌లో సాగునీటికి రూ.13,139.13 కోట్లు కేటాయింపు**

**ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

అమరావతి: ఏపీ ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి బుగ్గన తెలిపారు. 2021 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని, అందుకోసం తగిన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. వీటితో పాటు సాగునీటి అవసరాలను తీర్చే పలు ప్రాజెక్టులను సైతం సత్వరమే పూర్తి చేస్తామని వెల్లడించారు. మొత్తంగా సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.13,139.13 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ హరితాంధ్రప్రదేశ్ కలను సాకారం చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టును 2021 జూన్ నాటికి పూర్తి చేస్తాం. అందుకు తగిన బడ్జెట్ కేటాయిస్తాం. ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు పునః పరిష్కారం, పునరావాసం పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సొరంగం-1ని ఏడాదిలో పూర్తి చేస్తాం. దీనివల్ల 1.19 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తాం. మరో రెండేళ్లలో సొరంగం-2, రెండో దశను పూర్తి చేస్తాం. అవుకు సొరంగాన్ని పూర్తి చేస్తాం. సంవత్సరంలో గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు ఒకటో దశను పూర్తి చేస్తాం.

గండికోట రిజర్వాయరులో నీటి నిల్వ, కడప జిల్లాలోని ఆయకట్టుదారులకు నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం. కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని 1.98 లక్షల ఎకరాలకు సాగునీటిని కల్పించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి ఒకటో దశను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని ప్రస్తుతమున్న చెరువులను నింపేందుకు ఒక నిర్ణీత కాలావధి విధానంలో రెండో దశను పూర్తి చేస్తాం. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలోని సాగునీటి సౌకర్యాలను కల్పించడానికి వంశధార ప్రాజెక్టు, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బలపరీక్షకు సిద్ధమే..

బెంగళూరు: కర్ణాటక రాజకీయ సంక్షోభం కీలక మలుపు తిరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో శాసనసభలో తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉన్నానని సీఎం కుమారస్వామి స్పష్టం చేశారు. బలపరీక్షకు సమయం ఖరారు చేయాలని స్పీకర్ రమేశ్ కుమార్‌ను కోరారు.

ఎమ్మెల్యేల రాజీనామాలపై రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో నేను అధికారంలో ఉండలేను. అయితే నాకు ఎమ్మెల్యేల మద్దతు ఉంది. దాన్ని రుజువు చేసుకుంటా. తాజా పరిణామాల నేపథ్యంలో బలపరీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. ఇందుకు సమయాన్ని ఖరారు చేయండి అని సీఎం కుమారస్వామి అసెంబ్లీలో తెలిపారు. దీంతో ఒక్కసారిగా కర్ణాటక సంక్షోభం కీలక మలుపు తిరిగినట్లయింది. బలపరీక్షకు స్పీకర్ ఎప్పుడు అనుమతిస్తారని అడిగారు

# ఏపీ మంత్రికి మెగాస్టార్ పరామర్శ

**కన్నబాబుకు ధైర్యం చెప్పిన చిరంజీవి**

కాకినాడః మెగాస్టార్ చిరంజీవి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబును పరామర్శించారు. గురువారం కన్నుమూసిన కన్నబాబు సోదరుడు సురేష్‌కు నివాళులు అర్పించారు. సురేష్ మరణంపట్ల తన సానుభూతిని తెలియజేశారు.. ఏపీ మంత్రికి ధైర్యం చెప్పారు. హైదరాబాద్ నుంచి నేరుగా కాకినాడ చేరుకున్న చిరంజీవి.. కన్నబాబును పరామర్శించి వెంటనే వెళ్లిపోయారు.

కురసాల కన్నబాబుకు మెగా ఫ్యామిలీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2009 ఎన్నిక్లో కన్నబాబు ప్రజారాజ్యం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. పార్టీలోనూ కీలకంగా వ్యవహరించారు.. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనం కావడంతో ఆ పార్టీలోనే కొనసాగారు.

ఆ పరిచయంతోనే ఏపీ మంత్రిని చిరంజీవి పరామర్శించారు.



విశాఖపట్నం రూరల్ : జిల్లా పోలీసులు వనం-మనం కార్యక్రమములో భాగంగా జిల్లా ఎస్.పి., బాబూజీ అట్టాడ ఐ.పి.ఎస్., ఈ రోజు తమ కార్యాలయ పరిసరాలలో మొక్కలు నాటారు. జిల్లా పోలీసులు ప్రజాస్వామ్య పరిరక్షణే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తున్నారు.

ఎదేచ్ఛగా చెట్లు నరికి వేత కారణంగా వాతావరణ కాలుష్యం పెరిగిపోతోందని అన్నారు. అందువలన వర్షాభావం ఏర్పడి పర్యావరణ సమతుల్యం దెబ్బతిని సమయానికి వర్షాలు లేక రైతులు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతారు. త్రాగునీరు సమస్య తలెత్తుతుంది. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతౌల్యం సాధించి సమాజ అభివృ ద్ధికి తోడ్పడుతుందని జిల్లా ఎస్.పి., అన్నారు. ఎల్.కాళిదాసు వెంకట రంగా రావు ఐ.పి.ఎస్., డి.ఐ.జి,. విశాఖపట్నం రేంజ్ వారు మూడు జిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఎస్.పి., లకు లక్ష మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టాలని నిర్దేశన చేశారు.

వారి అదేశాల మేరకు శుక్రవారం విశాఖపట్నం జిల్లాలో వనం-మనం మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లు, కైలసగిరి ఆర్మడు రిజర్వు విభాగము, డి.టి.సి., బక్కన్నపాలెం మొదలైన పోలీసు విభాగాలలో జరుగుతున్నాయని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 30 వేల మొక్కలు నాటామని జిల్లా ఎస్.పి., తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పోలీసు కుటుంబాలు, స్కూలు విధ్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., అదనపు ఎస్.పి, ఆపరేషన్స్ - ఎల్.రాజేశ్వరరావు, డి.ఎస్.పి, ఎస్.సి. ఎస్.టి సెల్ - అన్నపు నరసింహమూర్తి, డి.ఎస్.పి.,డి.ఎస్.బి,. - సి.హెచ్.వివేకానంద డి.ఎస్.పి., కమ్యూనిటీ పోలీసింగ్ - జి.వెంకటరమణ, ఎల్.రేవతమ్మ, ఇన్స్ పెక్టర్స్, డి.ఎస్.బి, తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ, బుమ్రాలకు విశ్రాంతి? వెస్టిండీస్ టూర్‌కు దూరం



ముంబయి: ప్రపంచకప్ తర్వాత టీమిండియా తదుపరి సిరీస్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. ఈ సందర్భంగా కెప్టెన్ విరాట్‌కోహ్లీ, పేసర్ జస్ప్రిత్ బుమ్రాలకు విశ్రాంతి నివ్వాలని సెలెక్షన్ కమిటీ భావిస్తోంది. ఆగస్టు మూడు నుంచి అమెరికాలో నెలరోజుల పాటు జరగనున్న ఈ టూర్‌లో భారత జట్టు మొత్తం మూడు టీ-20లు, మూడు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. ఏడాది కాలంగా విరామం లేకుండా ఆడుతున్న కోహ్లీ, బుమ్రాలకు విశ్రాంతినివ్వాలని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ భావిస్తోంది. దీంతో జట్టు పగ్గాలు రోహిత్‌శర్మ తీసుకునే అవకాశం ఉంది.

గతేడాది జులైలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా తర్వాత స్వదేశంలో వెస్టిండీస్‌తో తలపడింది. ఆపై డిసెంబర్‌లో ఆసీస్ పర్యటనకు వెళ్లి అక్కడినుంచి న్యూజిలాండ్ చేరుకుంది. కివీస్‌తో మూడు టెస్టులు, ఐదువన్డేలు ఆడి భారత్‌కు తిరిగి చేరుకున్నాక మళ్లీ ఆసీస్ జట్టుతో తలపడింది. ఆ వెంటనే ఐపీఎల్, ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలు జరగడంతో తీరిక లేని ఆట ఆడినందుకు వీరికి విశ్రాంతినివ్వాలని బీసీసీఐ యోచిస్తోంది.

జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్

# ఎన్నికల ప్రక్రియ మొదలు

**నామపత్రాల స్వీకరణ**
**17న ఉపసంహారణ**
**21న ఎన్నికలు**



విశాఖ సిటీః నగరంలో స్థానిక జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. శుక్రవారం ప్రారంభమైన ఈ ప్రక్రియ 15వ తేదీ వరకు కొనసాగనున్నట్లు సభ్యులు తెలిపారు. 17వ తేదీన నామపత్రాల ఉపసంహరణ గడువుగా నిర్ణయించడమైనదని పేర్కొన్నారు.

దీనికి సంబంధించిన ఎన్నికలు 21వ తేదీన జరుగుతాయని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఎన్నికల ప్రణాళిక నడుస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు 21వ తేదీన జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియకు ప్రధాన కార్యదర్శి గొంప చంద్రమౌళి నావపత్రాలను ఎన్నికల ముఖ్య అధికారి డి. నారాయణ రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రంధి సాధూరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.వి. సత్యం, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. అశ్వనీ కుమార్, అప్పన్న, ఆర్ఎన్ఎ నాయుడు, అప్పలరాజు, నర్సింగరావు, బాపిరెడ్డి, శ్రీను తదితర కాంట్రాక్టర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com